17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 18 జూలై 2024 | పేజీలు 11




సూర్య వరుస కథనాలకు దిగివచ్చిన ప్రభుత్వ యంత్రాంగం

ఎలాంటి హంగామా లేకుండా కాలిన రోగుల వైద్య విభాగం ప్రారంభం

## గుట్టు చప్పుడు కాకుండా

# ప్రారంభం!!



### ప్రజా ప్రతినిధులకు సమాచారం లేకుండా ప్రారంభించడం ఏంటని ప్రశ్న

### రాజకీయ నాయకుల పెదవి విరుపు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభించిన మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాలిన రోగుల వైద్య విభాగానికి సంబంధించి మోక్షం వాటిల్లిందని దీంతో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అధికార దర్పంతో ఏర్పాటు చేయడంపై అనేక విమర్శలు ఎదురవుతున్నాయి. కనీసం ఎలాంటి సమాచారం అందించ కుండా ప్రారంభించడంపై అనేక విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

### రూ.2 కోట్ల వ్యయంతో కాలిన రోగుల వైద్య విభాగం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత ఏడేళ్ల నుంచి నిర్మాణానికి గురవుతున్న కాలిన రోగుల వైద్య విభాగానికి బుధవారం ఎట్టకేలకు ఉపశమనం లభించింది. "సూర్య దినపత్రిక" ప్రతిరోజు అధికారులను హెచ్చరిస్తూ వారి నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతూ కథనాలు ప్రచురిస్తుండడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి యంత్రాంగం ఎలాంటి హంగులు ఆర్భాటాలు లేకుండా వాటిని గుట్టు చప్పుడు కాకుండా ఏర్పాటు చేశారు. దీనిపై సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజా వైద్యానికి పెద్దపీట వేస్తూ అనంతపురం జిల్లాకు కాలిన రోగుల వైద్య చికిత్స విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు అప్పటి ప్రభుత్వం రూ.2 కోట్ల మేర నిధులను కేటాయించింది. వాటిని అధికారుల నిర్లక్ష్యంతో అప్పటి ప్రభుత్వ హయాంలోనే పూర్తి కావాల్సి ఉండగా దానిని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారు. తీరా గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చివరి అంశంలో అప్పటి రాష్ట్ర మంత్రి

మిగతా 3లో



**"నేటి దినపత్రిక సూర్య" వరుస కథనాలకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి యంత్రాంగం దిగివచ్చింది. వరుస కథనాలు ప్రచురిస్తుం డడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఎలాంటి హంగులు ఆర్భాటాలు లేకుండా మొత్తానికి ప్రారంభించారు. ఎవరికీ కనీస సమాచారం అందించకుండా సేవలు ప్రారంభించడంపై రాజకీయ నాయకులు పెదవి విరుస్తున్నారు.**




## జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి.రత్న

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుట్టపర్తికి ఎంతో ప్రత్యేకత ఉందని ఆ పరిస్థితులకు అనుగుణంగా అందరి సహకారంతో జిల్లాను ముందుకు తీసుకెళ్తామని జిల్లా నూతన ఎస్పి వెలిశల రత్న పేర్కొన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా వి.రత్న బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఎస్పీకి వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. మొదటగా ఏ.ఆర్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాకు ఎస్పిగా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సత్యసాయి జిల్లాలో శాంతి

గ్రీన్ ఆర్మీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ స్లెట్స్,పక్షి గూళ్ళ పై అవగాహన కల్పిస్తూ..




## అమ్మా.. నీకు

# వందనం

## అనంతలో మరో మహనీయురాలు

- సేవే ఆమె సంకల్పం అనాథలే ఆమె ప్రాణం
- తన వద్ద ఉన్న వనరులను అందరికీ పంచుతున్న మహనీయురాలు
- నిరుద్యోగులు, అనాథ పిల్లలకు కొండంత అండగా
- వృద్ధా, అనాథాశ్రమాలకు చేయూత

మిగతా 4లో



### ధర్మవరం అభివృద్ధిపై

## నారా లోకేష్‌తో శ్రీరామ్ చర్చలు

### ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ను కలిసిన పరిటాల శ్రీరామ్

### పార్టీ బలోపేతం, నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ

**అనంతపురం, మేజర్ న్యూస్**

ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధితో పాటు పార్టీ బలోపేతంపై మంత్రి నారా లోకేష్ తో పరిటాల శ్రీరామ్ చర్చించారు. ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కలిశారు.

మిగతా 4లో

ప్రతి ఎకరం నుంచి రుషికొండ వరకు అన్ని కక్కిస్తాం

## కొండల్ని మింగిన

# అనకొండ జగన్ రెడ్డి

### వైసిపి చేసిన భూదందాల, సహజ వనరుల దోపిడీ గురించి ప్రజలకు తెలియాలి

### ఇళ్ల నిర్మాణాలు, ఇసుక మాఫియాతో భారీ దోపిడీకి పాల్పడ్డారు

### జగన్ రెడ్డి తన తాత జాగీరులా దోచుకున్నాడు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ స్పష్టీకరణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన భూ దందాలు సహజ వనరుల దోపిడీ గురించి ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ అన్నారు. అనంతపురం జిల్లా టిడిపి కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు గురించి ప్రజలంతా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకే శ్వేత పత్రం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని వివరాలు వెల్లడిస్తున్నారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయని.. వాటి



విలువ రూ.35,576 కోట్లు పైనే ఉంటుందన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్ల దోచుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 512ను తమ ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు భూదోపిడీకి పాల్పడ్డారని.. ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ గా నియమించి పేద ప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నారని విమర్శలు చేశారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదని... కానీ నల్ల చట్టంలోని లొసుగులను

మిగతా 3లో



### మాంగల్య షాపింగ్ మాల్ వద్ద

# వ్యాపారస్తుల ధర్నా

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :**

గత కొన్ని నెలల కిందట అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనుమతితో పుట్టపర్తి రోడ్డు వద్ద మాంగల్య షాపింగ్ మాల్ను ప్రారంభం పెద్ద ఎత్తున చేశారు. కానీ నేడు అది పట్టణంలోని చిన్నా, పెద్ద వ్యాపారస్తులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోంది. అప్పట్లో కేతిరెడ్డి వెంకట్రాం రెడ్డికి పట్టణ వ్యాపారస్తులు మాంగళ్య షాపు ప్రారంభోత్సవానికి అనుమతి వద్దు అని తెలిపిన కూడా పెడచెవిని పెట్టి, నేడు వ్యాపారస్తుల జీవనోపాధి ప్రశ్నార్థకమైంది. ఇందులో భాగంగానే ధర్మవరం పట్టు చీరల తయారీ అండ్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, రెడీమేడ్ అండ్ టెక్స్టైల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోటి వెంకటేష్, రెడీమేడ్ అండ్ గార్మెంట్స్ టెక్స్టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సెమీ నారాయణా స్వామి దేవాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మాంగల్య షాపింగ్ మాల్ వంటి సంస్థలు ధర్మవరం పట్టణంలో వెలిశాయని, దీంతో పట్టణంలోని చిన్న, పెద్ద వ్యాపారస్తుల యొక్క వ్యాపారాలు పూర్తిగా డీలపడ్డాయని ఆవేదన వ్యక్తం

మిగతా 2లో

## ఎస్కేయూ వసతి గృహంలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### సర్వజన ఆస్పత్రిలో చికిత్స...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వసతి గృహంలో మౌనిక అనే విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. యువతి ఉంటున్న గదిలో ఫ్యాన్ కు వేలాడుతుండగా అక్కడే ఉన్న తోటి విద్యార్థులు గమనించి వెంటనే కిందకు దించారు. ప్రాథమిక చికిత్స నిమిత్తం విశ్వవిద్యాలయం ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం విద్యార్థినిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మౌనిక యూనివర్సిటీలో ఎంబీఏ సెకండ్ ఇయర్ చదువుతోంది. మౌనిక స్వగ్రామం పులివెందులని తోటి స్నేహితులు తెలిపారు. 48 గంటల పాటు ఆమెను అబ్జర్వేషన్లో ఉంచినట్లు వైద్యులు తెలిపారు. ఇటుకలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యాపారస్తుల ధర్నా

▸▸ మొదటి పేజీ తరువాయి

చేస్తూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ నెల 18వ తేదీన పట్టణ వ్యాపారస్తులతో మాంగల్య షాపింగ్ మాల్ వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 2000 మంది వ్యాపారస్తులతో ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క వ్యాపారస్తుడు గురువారం తమ షాపులను స్వచ్ఛందంగా బంద్ చేసి, ర్యాలీ ద్వారా ధర్నాలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. తొలుత పుట్లమ్మ గుడి నుంచి పట్టణంలోని పలు కూడలిల ద్వారా పెద్ద ఎత్తున ర్యాలీగా మాంగల్య షాపింగ్ మాల్ వద్దకు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. మాంగల్య షాపింగ్ మాల్ పూర్తిగా మూసివేసేంతవరకు ప్రతిరోజు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కనీసం పట్టణంలోని వ్యాపారస్తులకు బోనీ కూడా కావడం లేదని, జీవన విధానం కుంటుపడిందని, పిల్లల యొక్క చదువులు ప్రశ్నార్థకం అయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుమునుపే చెన్నై సిల్క్స్ అప్పట్లో ధర్మవరంలో వ్యాపారం కొనసాగి కొనసాగించేందుకు ప్రయత్నం చేయగా, పట్టణ వ్యాపారస్తులంతా కలిసికట్టుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సహకరించి ఆ షాపును ధర్మవరంలో రాకుండా సహకరించారని వారు గుర్తు చేశారు. రాజకీయాలు చోటు చేసుకోవడం వల్ల మా పట్టణ వ్యాపారస్తుల జీవన విధానం తలచుకుంటేనే ఎంతో ఆందోళనకారంగా ఉందని వారు తెలిపారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాంగల్య షాపింగ్ మాల్ ప్రారంభమైతే, పట్టణ అభివృద్ధి జరుగుతుందని ఓ మాటతో ధర్మవరం వ్యాపారస్తుల వ్యాపారం పూర్తిగా పడిపోవడంతో, ఇప్పటికే పదుల సంఖ్యలో వ్యాపారస్తులు తమ దుకాణాలను మూసివేశారు అని తెలిపారు. ప్రస్తుతం పట్టణ వ్యాపారస్తులు పెట్టుబడులు పెట్టి, అప్పులు చేసి, వ్యాపారాలు జరగక తీవ్ర కృష్ణ పరిస్థితుల్లో ఉన్నారని, ఆత్మహత్యలే భవిష్యత్తులో శరణ్యమవుతుందన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ప్రజలు బ్రతికేందుకు చట్టాలు ఉండాలి గాని, బ్రతకనీయకుండా పొంతన లేని చట్టాలు చేయడం వల్లనే నేడు ఈ దుస్థితి ఏర్పడిందని తెలిపారు. అంతేకాకుండా తాను ఇన్ఫర్మేషన్ యాక్ట్ చట్టం ప్రకారం మాంగల్య షాపు యొక్క వివరాలు తెలుసుకున్నానని, టౌన్ ప్లానింగ్ ప్రకారం పూర్తిగా లేదని, రెసిడెన్షియల్ టౌన్ ప్లాన్ తో అనుమతి తీసుకోవడం ఏంటి అని యువర్ ప్రశ్నించారు.మరి అప్పట్లో కేతిరెడ్డి మాటలు విని మున్సిపల్ అధికారులు ఎలా అనుమతిచ్చారో? తెలపాలని వారు ప్రశ్నించారు. ప్రజల జీవన విధానం పై చట్టాలు మార్చాలని తెలిపారు. చట్టాలు బ్రతికి ఉండడానికి మేలు చేసే విధంగా ఉండాలని తెలిపారు. అందుకే "మన ఊరు–మన దుకాణం" అన్న నినాదంతో తాము ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. పట్టణంలో స్థానిక వ్యాపారస్తుల వ్యాపారాలు జరగాలి అంటే తప్పనిసరిగా మాంగల్య షాపింగ్ మాల్ను మూసివేసిందేనని స్పష్టం చేశారు. లేకపోతే ఆత్మహత్య చేసుకోవాలా, ఊరి వదిలిపెట్టి వెళ్లాలా, మరి వ్యాపారస్తుల జీవన విధానం ఎలా అని వారు ప్రశ్నించారు. ఏది ఏమైనా గురువారంనాడు జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి పట్టణంలోని చిన్న, పెద్ద వ్యాపారస్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని, ర్యాలీని, ధర్నాను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి.రత్న

▸▸ మొదటి పేజీ తరువాయి

భద్రతల పరిరక్షణ కోసం పాటుపడతానన్నారు. జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలిందించేలా కృషి చేస్తామని, ప్రజలకు ప్రభుత్వ ప్రాధాన్యత అం శాలైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎస్పి తెలిపారు. గంజాయి నిర్మూలనకు కార్యాచరణ ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని ,ప్రజలకు జవాబుదారీతనంతో పోలీస్ యంత్రాంగం విధులు నిర్వర్తించాలని, అందరూ చట్టానికి లోబడి ఉద్యోగం చేయాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారమయ్యే దిశగా పోలీసు అధికారులు పనిచేయాలని సూచించారు. సైబర్ నేరాలపై పర్యవేక్షణ చేస్తూ జిల్లాలో క్రైమ్ రేట్ పెరగకుండా చూస్తామని, రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి భద్రత విభాగంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి విజయ్ కుమార్, డిఎస్పీ లు శ్రీలత, వాసుదేవన్, కన్జక్షన్ బాజీ జామ్ సైదా, శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఏవో సుజాత, సిసి రాఘవేంద్ర, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు డిపిఓ సిబ్బంది ఎస్పీకి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయంలో నిత్యాన్నదానానికి రూ.50 వేలు వితరణ..





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీ సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్నదానానికి రూ. 50 వేలు వితరణ చేశారు. ఆలయ నిర్వాహకులు నేటి నుంచి నిత్య అన్నదానానికి విరాళాల సేకరిస్తున్న నేపథ్యంలో సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ మొదటి దాతగా విరాళం రూ.50 వేలు ఇచ్చారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ వారి ఇంజనీరింగ్ దంపతులైన పురుషోత్తమ మురళీకృష్ణ, నిర్మలమురళి కలిసి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని దేవుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ దంపతులు పురుషోత్తమ మురళీకృష్ణ, నిర్మలమురళి మాట్లాడుతూ.. దేవుడు తమకు ఇచ్చిన కొంత ధనంలో పేదలకు సహాయం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పేదల ఆకలి తీర్చడా నికి బాధ్యతగా అన్నదాన కార్యక్రమా లను నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు, ట్రస్ట్ సభ్యులు సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషో త్తమ మురళీకృష్ణ కు ఆశీస్సులు ఇస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదానానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరడంతో భూరి విరాళం అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా కళ్యాణ్ దుర్గం రోడ్డు ప్రాంతంలోని కల్పవృక్షం విల్లాస్ లో 20 మొక్కలను కుటుంబ సభ్యులతో కలిసి నాటారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కేశవ్ చంద్ర, బాబురావు, ప్రతాప్ రెడ్డి, ఆలయ ధర్మకర్త తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏకలవ్య జయంతి

**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలో బుధవారం ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య చిత్రపటానికి ఎరుకుల కులస్థులతో కలిసి సర్పం చు వెంకటరమణమ్మ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... విలు విద్యలో స్వంతంగా అధ్యయనం చేసుకుంటూ ఎం తో ప్రావీణ్యం సాధించాడన్నారు. ఏకలవ్యుడి జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమ న్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడికి గాయాలు



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని కట్టకిందపల్లి గ్రామ సమీపాన బుధవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి రాజేష్ అనే యువకుడు గాయాలపాలయ్యారు. స్థానికుల సమాచారం మేరకు.. కణేకల్లు మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన రాజేష్ ద్విచక్ర వాహనం లో పెద్దవడుగూరు మండలం బుర్నాకుంట గ్రామానికి బయలుదేరాడన్నారు. కట్ట కింద పల్లి గ్రామం వద్దకు రాగానే మలుపులో ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో రోడ్డుప్రమాదం చోటుచేసుకుందన్నారు. ఈ సంఘటనలో రాజేష్ తలకు గాయాల య్యాయన్నారు. 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు.

## నగరంలో ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తాం

**కూటమి ప్రభుత్వంలో ఎరుకల కార్పొరేషన్ తీసుకొస్తాం**

**అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ**

**ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం నగరంలో ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటు కోసం కృషి చేస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు. నవోదయ కాలనీలో మహేశ్వరి ఏకలవ్య మహిళా సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఏకలవ్యుని జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ విలువిద్యలో ఏకలవ్యునికి సాటి మరెవరూ లేరని అన్నారు. ఎలాంటి శిక్షణా లేకుండా విలువిద్య నేర్చుకున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో ఎరుకుల కోసం కార్పొరేషన్ తీసుకొస్తామని.. హామీ ఇచ్చారు. నగరంలో ఏకలవ్యుని విగ్రహం లేదని ఎరుకుల సంఘం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఖచ్చితంగా విగ్రహం ఏర్పాటుకుకృషి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సి ఎస్టి జేఏసీ అధ్యక్షుడు సాకే హరి, ఆంధ్రప్రదేశ్ ఎరికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిరంజీవి, సంఘం రాష్ట్ర నాయకులు సాకే వీర, సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ఆసరాగా యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న

### విద్యార్థినికి ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం సోనియా గాంధీ కాలనీలో నివాసం ఉంటున్న హరిజన నాగరాజు కుమార్తె హెచ్ భవానీ ప్రొద్దుటూరు పట్టణంలో వెటర్నరీ సైన్స్ సెకండియర్ చదువుతున్నది. తండ్రి దివ్యాంగుడు, చాలా పేదవారు. తల్లి హోటల్ పని చేసే వచ్చే సంపాదనే వాళ్ళకు ఆధారం. కళాశాలకు సంబంధించిన ఫీజు కట్టడానికి ఇబ్బందిగా ఉంది అని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న ను సంప్రదించగా పేద విద్యార్థిని చదువును ప్రోత్సాహిస్తూ వెంటనే తన వంతు సహాయ సహకారంగా, ఆరు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ పేదరికంతో విద్యకు దూరం కాకూడదని బాగా కష్టపడి చదువుకుని మంచి స్థాయిలో ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో వీలైనంత వరకు ఇలా సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి తన వంతు సహకారం గా ముందు ఉంటానని జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తన మిత్ర బృందం కె.శంకర్(వైఎస్సార్ నాయకుడు) తన వంతు సహాయంగా రెండు వేల రూపాయలు మరియు ఫోటో గ్రాఫర్ కిషోర్ వెయ్యి రూపాయలు అందించారు. ఇలాంటి మంచి కార్యక్రమం లో మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు మరియు మేము సహాయం కోరిన వెంటనే ముందుకు వచ్చి ఇలా మా లాంటి ఎంతో మంది కి సహాయం అందిస్తున్న జయన్నకి విద్యార్థి తల్లి, తండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.






## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాల వేడుకలు విజయవంతం చేద్దాం...

### కరపత్రాలు ఆవిష్కరించిన ఏపీటీఎఫ్ 1938 నాయకులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం నగరపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ స్థాపించి 80 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా అక్టోబర్ నెలలో విజయ నగరంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 తన 20వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు జరగనున్నాయని, ఈ మహాసభల్లో అనంతపురం జిల్లా ఉపాధ్యాయ సమాజం వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు కె. కులశేఖర్ రెడ్డి, రామా నాయక్, జిల్లా నాయకులు ఆంజనేయులు నాయక్,అశోక్ నాయక్, విశ్వనాథ్, కృష్ణారెడ్డి, ఫక్రుద్దీన్, నారాయణ నాయక్, కుల్లాయప్ప నాయక్,సుభాన్ ఖాన్, శంకర్ రెడ్డి,బాల గుజ్జప్ప,రాజేంద్ర ప్రసాద్, శ్రీధర్, మధుశ్రీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు కృతజ్ఞతలు..

### ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గ్యారెంటీడ్ పెన్షన్ జీవో నిలుపుదలకు కృషిచేసిన మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ రాష్ట్ర సచివాలయం లో కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక శాఖ అధికారులు గ్యారెంటీడ్ పెన్షన్ జివో ను గెజిట్ లో పొందుపరచడం వల్ల రాష్ట్ర ఉద్యోగులు ఆందోళన చెందారన్నారు. ఈ విషయం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించి గ్యారెంటీడ్ పెన్షన్ జీవో ను నిలుపుదల చేయడం చాలా సంతోషకరం అన్నారు. ప్రాథమిక విద్య ను నాశనం చేసిన 117 జీవో ని రద్దు చేయాలని నారా లోకేష్ ని కోరినట్లు విజయ్ భాస్కర్ తెలిపారు.

## పుష్పవతిని పరామర్శించిన సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఎం మల్లికార్జున, హెచ్ గంగాధర



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎం హనుమపురం గ్రామానికి చెందిన వన్నూరప్ప కుమార్తె పుష్పవతి పెళ్లి కాకనే ప్రసవించడం విషయం తెలిసిందే. అందుకు డి హీరేహాల్ మండలం సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఎం మల్లికార్జున, హెచ్ గంగాధర రాయదుర్గం ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి పుష్పవతి అనే అమ్మాయిని పరామర్శించడం జరిగింది. పుష్పవతి బాలికను పదవ తరగతి చదువుకునేటప్పటి నుంచి అదే గ్రామానికి చెందిన వన్నూరప్ప కుమారుడు మంజునాథ అమ్మాయిని మాయమాటలు చెప్పి అమ్మాయిని లోపరచుకొని గర్భిణీ చేశాడు. కొన్ని రోజుల క్రితం తండ్రితో కలిసి గ్రామానికి చేరుకున్న ఆమె తన కడుపులో బిడ్డ పెరుగుతుందని విషయం గుర్తించిన తండ్రి, అన్నకు చెప్పలేకపోయింది. మంగళవారం మధ్యాహ్నం కడుపునొప్పి అంటూ బాధపడుతున్న ఆమెను తండ్రి రాయదుర్గంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడ వైద్యుడు లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చాడు. పరీక్షించిన వైద్యులు ఆమె పురిటి నొప్పులతో బాధపడుతున్నట్లు గుర్తించి వెంటనే కాన్పులకు వార్డులో తీసుకెళ్లారు. కొద్దిసేపటి తర్వాత ఆమె ఆడబిడ్డకు జర్మనిచ్చింది. విషయం తెలుసుకున్న తండ్రి బంధువులు తోలుతా ఆందోళనకు గురయ్యారు. జరిగిన విషయం మొత్తం యువతి ద్వారా తెలుసుకున్న పెద్దలు ఇద్దరు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో పెళ్లి చేయాలని నిర్ధారించారు. ఇదిలా ఉండగా యువకుడు పెళ్లికి నిరాకరించి మోసం చేయాలని చూస్తే పుష్పవతి తండ్రి, అన్న, బంధుమిత్రుల సహాయంతో ఆ బాలికకు న్యాయం చేసేందుకు ఆందోళన చేపట్టేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.

## గుట్టు చప్పుడు కాకుండా ప్రారంభం!!

▸▸ మొదటి పేజీ తరువాయి




అనంతపురం జిల్లాకు విచ్చేసిన నేపథ్యంలో ఆమె చేత లాంఛనంగా ప్రారంభించారు. కానీ ఎలాంటి సౌకర్యాలను కల్పించకుండా కేవలం నామమాత్రంగానే దానిని ఏర్పాటు చేశారని సర్వత్రా విమర్శలు ఎదురయ్యాయి. దీంతో సూర్యాలో కథనం ప్రచురించిన నేపథ్యంలో అప్పటికప్పుడు వాటిలో వివిధ అంశాలను వైద్యసేవల విభాగాలను ఏర్పాటు చేశారు. కానీ అప్పుడు ఎన్నికల కోడ్ అమలులో ఉందని అనంతరం ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అధికారులు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన నెల రోజులు అయినప్పటికీ అధికారులు చొరవ చూపక పోయారు. దీంతో మళ్లీ కథనం ప్రచురించడంతో అధికారులు ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రారంభిస్తామని మాయ చేసారు.

### ఎమ్మెల్యే, ఎంపీలకు సమాచారం లేదు

ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ జిల్లా కేంద్రంలోని అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే ఎంపీలు అందుబాటులో ఉన్నప్పటికీ వారికి ఎలాంటి సమాచారం అందించకుండా కేవలం గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభించడంపై అనేక విమర్శలు ఎదురవుతున్నాయి. అంత అకస్మాత్తుగా ఎందుకు ఓపెన్



చేశారంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఎవరికి సమాచారం అందించకుండా ఎలాంటి విషయాన్ని బయటికి చెప్పకుండా అధికారులు ఈ అంశాన్ని మొదలు పెట్టడం పై అధికార పార్టీకి చెందిన నేతలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. గతంలో కేవలం ఓపి కేంద్రాన్ని ప్రారంభిం చేందుకు అప్పటి ఎమ్మెల్యేను పిలిపించి ప్రారంభించిన ప్రస్తుత అధికారులు ఇప్పుడు వారి స్వంత ప్రయోజనాల కోసం ప్రస్తుత మున్న అధికార పార్టీకి చెందిన ఎంపీ ఎమ్మెల్యేలను పిలవకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని ప్రస్తుత అధికార పార్టీ నేతలు ఎలా సమర్థిస్తారో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి అనేక విమర్శలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దలు కావాలని ఇలా వ్యవహరించారా అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## అట్టహాసంగా మొహరం వేడుకలు...

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బళ్లారి వారి గజ్జల పీరు



బళ్లారి వారి గజ్జల పీరును ఎత్తుకున్న అనిల్ కుమార్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం తపోవనం నారాయణ పురం లో మొహరం పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. నారాయణపురం లోని హిందూ ముస్లిం సోదరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం ఉదయం అగ్నిగుండ ప్రవేశ అనంతరం సాయంత్రం జలధి కార్యక్రమంతో పీర్ల పండగ ముగిసింది. నిర్వాహకులు పీర్ల స్వాములను సుగంధ పుష్పాల శేరీలతో అలంకరించారు. డప్పు వాయిద్యాల నడుమ యువత కదం తొక్కారు. బళ్లారి వారి గజ్జల పీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తుల కొంగు బంగారంగా నారాయణపురంలోని పీర్ల స్వాములు విరాజిల్లు తున్నారు. ఉత్సవాలను జయప్రదం చేసిన గ్రామ పెద్దలకు, ప్రజలకు బళ్లారి అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎర్రగుడి గ్రామంలో ముగిసిన మొహరం వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మతసామరస్యానికి ప్రతీక అయిన మొహరం వేడుకల్లో భాగంగా ఎర్రగుడి గ్రామంలో బుధవారం పీర్ల దేవుళ్ళు జలిదికి పోవడంతో మొహరం వేడుకలు ఘనంగా ముగిసాయి. మంగళవారం రాత్రి పెద్ద సరిగెత్తు కార్యక్రమంలో భాగంగా రాత్రి 11 గంటల వరకు అధిక భక్తులు పాల్గొని చెక్కర చదివింపులు, స్వామివారికి మొక్కులో భాగంగా వారి తూకం సరిపడా చక్కెర స్వామివారికి చదివించడం జరిగింది. పీర్ల స్వాములు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. మంగళవారం రాత్రి 10 గంటల నుండి యువకులు తప్పెట్లతో అలాయి, సావ్ సేన్ ఆడడం జరిగింది. స్వామివారకి ప్రత్యేకంగా అలంకరణలతో తెల్లవారుజామున పురవీధుల గుండా భక్తులకు దర్శనమిస్తూ అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. శ్రీవన్నూరు స్వామి పీర్ల దేవునితో పాటు మిగిలిన పీర్ల దేవలకు ముజావర్లు పూజలు చేసి చెక్కర చదివింపులు చేశారు, బుధవారం సాయంత్రం తప్పెట్లతో మేళ తాళాలతో యువకులు సావ్ సేన్ అలాయి ఆడుతూ భక్తుల నడుమదేవుళ్ళు జలదికి వెళ్లడంతో మొహరం వేడుకలు ఘనంగా ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ పోలీసులచే బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నేడే బెలుగుప్ప ఎంపీడీవో కార్యాలయంలో ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో "ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కార్యక్రమం" క్రింద మొక్కలు నాటే కార్యక్రమం గురువారం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. కావున, మండల స్థాయి అధికారులు అందరూ పై తెలిపిన కార్యక్రమంనకు తప్పక హాజరు కావాల్సిందిగా తెలపడం అయినది.

## కొండల్ని మింగిన అనకొండ జగన్ రెడ్డి

▸▸ మొదటి పేజీ తరువాయి

గ్రహించిన జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధ్వజమెత్తారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజా ధనాన్ని వృధా చేశారని.. భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారని విమర్శలు చేశారు. భూముల రీసర్వే పేరుతో పాస్ బుక్ పై జగన్ చిత్రం ముద్రించుకోవడం ఏంటని ప్రశ్నించారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చుకున్నారని.. మొత్తం రూ.3 వందల కోట్ల విలువైన భూమిని కేటాయించుకున్నారని.. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ అన్నారు. కొండలను సైతం జగన్ రెడ్డి ప్రభుత్వం అనకొండల్లా మింగేసి గుండులు కొట్టేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని తన తాత జాగీరులా దోపిడీ చేశారని.. దీనిపై కచ్చితంగా విచారణ చేసి.. ప్రతి ఎకరాను రికవరీ చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. వైసీపీ చేసిన అక్రమాలన్నీ సాక్షదారులతో సహా శ్వేత పత్రం ద్వారా విడుదల చేస్తున్నామన్నారు. సమావేశంలో పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, బలిజ సంఘం నాయకుడు రాయల్ మధు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన న్యాయవాది రామ స్వామి నాయుడు పై దాడి చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేసిన వారిపై చట్టప రమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తూ కోర్టు కార్యా లయం వద్ద న్యాయ వాదులు రిలే నిరాహార దీక్షలు చేపట్టగా బుధవారం తో రెండో రోజుకు చేరుకున్నా యి. రెండో రోజు రిలే నిరాహార దీక్షలో న్యాయవాదులు లోకేశ్వర్ రెడ్డి, సురేంద్ర , రమేష్ నాయుడు, సివి కృష్ణమూర్తి, అంబటి శివప్రసాద్, పివి శివప్రసాద్, భైరప్రసాద్, నాగేంద్ర, వెంకట రామిరెడ్డి, రవీంద్ర, శివ, కృష్ణ నాయక్, గంగాధర్, కమలాకర్ నాయుడు, కిష్టప్ప నాయుడు తదితరులు రిలే నిరాహార దీక్షలు కూర్చున్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అంతవరకు వెళ్లే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని న్యాయవాదులు పేర్కొన్నారు.





## ఘనంగా గూగూడుకుల్లాయ స్వామి జలధి కార్యక్రమం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :

మహిమాన్వితుడు గూగూడు కుల్లాయి స్వామి జలధి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని బుధవారం గ్రామోత్సవం నిర్వహించి గూగూడులోని స్నానవాటిక, రెడ్డి వీధి, వడ్డెర వీధి ,గంగనపల్లి రోడ్డు తదితర ప్రాంతాలలో భక్తుల మధ్య ఊరేగింపు నిర్వహించారు. స్వామిని చూడడానికి భక్తులు ఎగబడ్డారు. ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కి టికెట్లు ఆడింది .బుధవారం ఉదయం స్వామి అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ ఘట్టాన్ని తిలకించడానికి భక్తులు ఎగబడ్డారు.స్వామి అగ్నిగుండ ప్రవేశం నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు హుసేనప్పస్వామి వారిని తెల్లని వస్త్రంతో మూసివేశారు. మరొకసారి సాయంత్రం నాలుగు గంటలకు కుళాయి స్వామిని గ్రామోత్సవం నిర్వహించి పురవీధుల్లో ఊరేగించారు .జలధి కార్యక్రమం గ్రామానికి దక్షిణం వైపు ఉన్న ప్రాంతంలో భావి వద్ద జలధి నిర్వహించారు. అనంతరం మకానానికి స్వామి ఆభరణాలను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారిని శోభ,ఆలయ అర్చకులు హుస్సేనప్ప, భక్తాదులో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో శ్రీరామ్ చర్చలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సంద ర్భంగా నియోజకవర్గంలోని రాజకీయాలు అలాగే పలు అంశాల గురించి నాయకు లు చర్చించుకున్నారు. ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా చేపట్టాల్సిన అంశాల గురించి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం చేయాల్సిన అంశాల గురించి నారా లోకేష్ కు వివరించారు. చేనేతల అంశాన్ని కూడా పరిటాల శ్రీరామ్ ప్రస్తా వించారు. అలాగే నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై లోకేష్‌తో చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఈ సందర్భంగా నారా లోకేష్ సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.




నేటి నుండి 28వ తేదీ వరకు నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు...

అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరనున్న యువత...

## 'అనంత' జనసేన మరింత పటిష్టం..

### ఉమ్మడి అనంత జిల్లాలో పదిరోజుల పాటు జన సైనికుల సభ్యత్వ సందడి

▸▸ ఆశావాహులకు సభ్యత్వ నమోదు ఓ మంచి వేదిక..

▸▸ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్, ముఖ్య నేతలు, నియోజకవర్గాల ఇన్చార్జిలకు క్రియాశీలక బాధ్యత

▸▸ సభ్యత్వ నమోదు తో ప్రమాద బీమా...

అనంతపురం విద్య మేజర్ న్యూస్

> **సభ్యత్వ నమోదు తో ప్రమాద జీవిత బీమా..**
> "జనసేన క్రియాశీలక కార్యకర్తలను తన సొంత కుటుంబ సభ్యులుగా భావించే అధినేత పవన్ కళ్యాణ్ సభ్యత్వ నమోదుతో పాటు వారికి ప్రమాద జీవిత బీమాను అందించే అవకాశాన్ని కల్పించారు.రూ. 500తో సభ్య త్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల ప్రమాద జీవితబీమా, రూ.50వేల వరకు ప్రమాదబీమా సదుపాయం లభిస్తుంది."

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఓవైపు పాలన పరంగా పట్టు సాధిస్తూనే... మరోవైపు పార్టీని మరింత బలోపే తం చేసే విధంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 18వ తేదీ నుండి 28వ తేదీ వరకు నాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ రెన్యూవల్, నమోదు కార్యక్రమానికి పిలుపు నిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం కలిగిన పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఈసారి అత్యధిక సంఖ్యలో యువత స్వచ్ఛం దంగా జనసేన పార్టీలో చేరే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాజకీయ చైతన్యానికి ప్రతీకైన ఉమ్మడి అనం తపురం జిల్లాలో జనసేన పార్టీని బలోపేతం చేయడం ద్వారా రాయల సీమ జిల్లాలపై ఆ ప్రభావం ఉంటుందన్న ఉద్దేశంతో అనంతపురం జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ తో పాటు నియోజకవర్గాల ఇన్చార్జిలు, రాష్ట్ర, జిల్లా నాయకులకు జనసేన రాష్ట్ర అధిష్టానం బాధ్యతలు అప్పగించి నట్లు సమాచారం. జనసేన పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడే పార్టీ జెండాను.. అధినేత పవన్‌కళ్యాణ్ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లిన జనసైనికులు అధికారంలోకి వచ్చిన తర్వాత రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.

### ఆశావహులకు సభ్యత్వ నమోదు ఓ మంచి వేదిక..

రాష్ట్ర, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న కొందరు నాయకుల కు తమ బలాన్ని బలగాన్ని నిరూపించుకునేందుకు సభ్యత్వ నమోదు ఓ మంచి వేదికగా ఉపయోగపడుతుంది అనడంలో సందేహం లేదు. అయితే సభ్యత్వాల నమోదు సంఖ్య మాత్రమే జనసేన పార్టీలో ప్రామాణికం కా దు. సంఖ్యను చూసి అధినేత పవన్ కళ్యాణ్ సంబరపడతారు అనుకుంటే పొరపాటే. జనసేన పార్టీలో క్రమశిక్షణ.. ట్రాక్ రికార్డు.. పార్టీ పటిష్టత పట్ల అకుంఠిత దక్షత కలిగి, ప్రజా సమస్యల పట్ల అవగాహన, వాటి పరిష్కారంపై చిత్తశుద్ధి ఉన్నవారికి సభ్యత్వాల నమోదు సంఖ్య అదనపు బలం అవుతుంది.

## అమ్మా.. నీకు వందనం





62 రోజులు ఒక రైతు కూలీని ( కోవిడ్ ఉన్న) ఇంట్లో పెట్టుకొని చికిత్స అందించే నయమయాక ఆమె ఇంటికి వెళ్ళే రోజు (పాతచిత్రం)



వికలాంగులు గ్రూప్ 2 పరీక్షల కోసం వారికి సూర్య ఐఏఎస్ తో కలిసి పుస్తకాలు ఇస్తూ..



కోవిడ్ సమయంలో ఉచితంగా మాస్కులు సబ్బులు పంపిణీ చేస్తూ

### కరువు జిల్లా అనంతలో కొండంత అభిమానులను సంపాదించుకున్న ప్రమీలమ్మ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అమ్మ నీకు వందనం.. మీ సేవలకు నేటి దినపత్రిక మేజర్ న్యూస్ పాదాభివం దనం. సేవే నీ సంకల్పంగా, అనాథలే నీ ప్రాణంగా, ప్రకృతిని ప్రేమిస్తూ మూగజీవాలపై మీరు చూపుతున్న ప్రేమా భిమానాలు, నిరుద్యోగులు, అనాథ పిల్లలు, వృద్ధులకు మీరు అందిస్తున్న చేయూత నిజంగా మేజర్‌న్యూస్ పొగడక తప్పలేదు. మా దృష్టిలో మీరు అనంతలో మరో మదర్‌థెరీసాగా భావిస్తున్నాం. కరువు జిల్లా అనంతలో కొం డంత అభిమానులను సంపాదించుకున్న అమ్మ ప్రమీలమ్మ నీకు ఇవే మా వందనలు.ఒక్క ఆలోచన లక్షల మంది పిల్లల భవిష్యత్తుకు బాటలు.. అనంత పురం జిల్లాలో శ్రీనివాస్ రెడ్డి అన్న పేరు ఎందరికో సుపరిచితం. ఆయన పేరు మీద ఏకంగా ఒక కాలనీనే ఉంది. భౌతికంగా ఆయన ప్రజల వద్ద లేకపోయినా ఆ మహనీయుడినీ స్మరించుకుంటూ ఆ మహా ఇల్లాలు ప్రమీల మ్మ జిల్లావ్యాప్తంగా 13 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాల్లో పునీతమవు తోంది. 12 సంవత్సరాల కిందట ఏజీ ప్రమీలమ్మ ఆలోచన మన ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు లైబ్రరీలు, సైన్స్ ల్యాబ్స్ అలా ఎన్నో మన జిల్లాలో పంపిణీ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఇప్పటివరకు జిల్లాలోని వివిధ పాఠశాల ప్రభుత్వ పాఠశాలల్లో 3,50,000 నోటు పుస్తకాలు పిల్లలకు ఉచితంగా ఇచ్చిన మాతృమూర్తి ప్రమీలమ్మ. కేవలం నోటు పుస్తకాలే కాకుండా వారికి కావల సిన లైబ్రరీలు స్థాపించడం అలాగే సైన్స్ ల్యాబ్స్ అలాగే లాప్టాప్స్ మరియు ఇతర స్కూల్ సామగ్రి ఇస్తూ వచ్చారు. 8 పదుల వయసు దాటిన సేవలో ఆమె ఎప్పుడూ ముందం జే వయసు మీద పడుతున్న ఆమెలోని సేవాగుణం మాత్రం తరగలేదు. 81 సంవత్సరాల ప్రమీలమ్మ ఇప్పటికీ ఎన్నో వందల కిలోమీటర్లు ప్రయాణిస్తూ మారుమూల ప్రాంతాల్లో మారుమూల పల్లెల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న పిల్లల కోసం వెళ్లి అక్కడ వారికి నోటుబుక్కులు ఇవ్వడం అలాగే పేపర్తో చేసిన వస్తు వులు, ఆ పెన్నులు పడేస్తే అవి ముక్కలుగా కావడం దాని ద్వారా పిల్లలకు ప్లాస్టిక్ రహిత జీవనశైలి గురించి అవగాహన కల్పించడం మొక్కల పెంపకం మనకు మన భవిష్యత్తుకు ఎంత ముఖ్యమో ఆ ప్రాముఖ్యతను వివరించింది. పిల్లల ఆలోచనకు అమ్మ సందేశం పలక బలపం వాడే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు వాటిని దూరం చేస్తూ వాటికి బదులుగా డిజిటల్ స్లేట్స్ కొన్ని వేళల్లో పంచారు ఏ విధంగా మూడు చెట్లు కాపాడగలము అన్న ఒక సందేశం ఆలోచన పిల్లల మనసులో నాటారు. కేవలం ప్రభుత్వ పాఠశాల పిల్లలే కాకుండా జిల్లాలోని ఎన్నో వృద్ధాశ్రమాలకు అనా థాశ్రమాలకు అందులో ఆశ్రమాలకు ప్రతినిధుల తన కు చేతనైన సహాయం అందిస్తూ వారికి అమ్మగా నిలుస్తు న్నారు ప్రమీలమ్మ. ఇదంతా ఒక ఎత్తైతే జిల్లాలోని సుమారు 250 ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు గత నాలుగు సంవత్సరాలుగా ప్రతినెల వారికి పౌష్టిక ఆహారం ఇస్తూ ఉంటారు. ఈ కార్యక్రమాలన్నీటికి గత 12 సంవత్సరాల్లో సుమారు నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించారు ప్రమీలమ్మ. ఐదు సంవత్సరాల క్రితం గ్రీన్ ఆర్మీని ప్రజలకు పరిచయం ప్లాస్టిక్ నిషేధ సమాజం కోసం గత ఐదు సంవత్సరాల క్రితం ప్రమీలమ్మ చేస్తున్న సేవలు అనిర్వచనీయం. తన కుమారుడైన అనంతపురం అనిల్ కుమార్ డిస్కవరీ అనంతపురం గ్రీన్ ఆర్మీ అనే పేర్లతో పర్యావరణం కాపాడేందుకు వివిధ కార్యక్రమాలు అవే ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం హర్షనీయం. అందుకే ప్లాస్టిక్ పెన్నులు స్థానంలో పడేసిన అట్టపెట్టెలతో తీసిన పేపర్ తో చేసిన పెన్నులు వాటి వెనకాల కూరగాయల విత్తనాల అమర్చి పెన్నుపడేస్తే ఒక కూరగాయ మొక్క వచ్చే విధంగా ఒక వినూత్న కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టారు ఇప్పటికీ దాదాపు లక్షా పెన్నులు పిల్లలకు పెంచారు. అదేవిధంగా సుమారు 28 వేల డిజిటల్ స్లేట్స్ పిల్లలకిచ్చి పలక బలపం లేని ప్రభుత్వ పాఠశాలలో చేశారు. అదేవిధంగా చాలా ప్రభుత్వ పాఠశాలల్లో శానిటరీ మిషిన్లు లైబ్రరీలు సైన్స్ ల్యాబ్స్ కంప్యూటర్ ల్యాబ్స్ ల్యాప్టాప్స్ అమర్చి తమ సేవలకు కొత్త గ్రూప్ ఇచ్చారు. ప్రకృతి పర్యావరణం పై అవగాహన ప్రకృతి పర్యావ రణం పై అన్ని వర్గాలకు అవగాహన కల్పించారు. పిల్లలకు ప్రకృతి పర్యావరణం పట్ల ఆసక్తి కనిపరిచే విధంగా సుమారు 78 వేల పక్షి గూళ్ళ టెంకాయ పీసుతో చేయించి ఆ గూళ్లను ఈ పిల్లలతో కట్టించి సుమారు రెండు లక్షల పిచ్చుకలకు ఊపిరి పోశారు. ఇలా చెప్పుకుంటూ పోతే నిజంగా ఆ అమ్మ చేసే సేవ కార్యక్రమాలకు అందరూ వందనం చేయాల్సిందే.



అనాథ పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేస్తూ





# దొడ్డిగుండ్ల అక్కమ్మ పరుష

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామ సమీపంలో దొడ్డి గుండ్ల అక్కమ్మ గారి వరస మహోత్సవం బుధవారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పరస మహోత్సవాన్ని నిర్వహించారు. తొలుత అమ్మవారికి పెడపల్లి కాయలోల్ల కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏడుగురు చిన్నారులతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. పెడపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం ఎడ్లబండ్ల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ మండలాల నుండి వచ్చిన రైతులు ఎడ్లబండ్ల పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా నల్లగుట్లపల్లి రాము పదివేల రూపాయలు, గెలుచుకోగా, ద్వితీయ బహుమతి గా 8000 కోళ్ల కేశవ కొత్తచెరువు, తృతీయ బహుమతిగా 6000, జంగం శ్రీనివాసులు బుక్కపట్నం కు చెందిన రైతులఎడ్లబండ్లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వాసులలే కాక ఇతర మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెడపల్లి డాక్టర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కాయల రాము, తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ శ్రీ రామ్ నాయక్, శివప్ప, డాక్టర్ రాఘవేంద్ర, భాస్కర్ రెడ్డి, ఆకుల కుల్లాయప్ప, వెంకట రాముడు ,గువ్వలగుట్టపల్లి గంగాధర్, వీరజిన్న, మని, వీఆర్ఏ గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక మునిసిపాలిటీ పరిధిలో గల 12 వ వార్డు మోడల్ కాలనీలో ఆ వార్డు కౌన్సిలర్ షేక్ రహమత్ బీ ఆధ్వర్యంలో పురపాలక సంఘం సిబ్బంది బుధవారం వీధి దీపాలు ఏర్పాటు చేశారు. మోడల్ కాలనీ మున్సిపాలిటీకి శివారు ప్రాంతంలో ఉన్నందున అక్కడ పేద ప్రజలు ఎక్కువగా జీవనం సాగిస్తున్నారు. పేద ప్రజల ఇండ్ల ముందర వీధి దీపాలు వెలిగించక చీకట్లలో వున్న పరిస్థితులు ఆ ప్రాంతం ప్రజల జీవన విధానం.అటువంటి పరిస్థితుల్లో వార్డు కౌన్సిలర్ ఎప్పటికప్పుడు మున్సిపాలిటీ అధికారులతో సంప్రదిస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నారు. వీధి దీపాల ఏర్పాటు చేయించడానికి కృషి చేసిన రహమత్ బి ని వార్డు ప్రజలు అభినందించారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

## - చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ధర్మవరం మేజర్ న్యూస్ : పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో తొలి ఏకాదశి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య బుధవారం ఆషాడ శుద్ధ ఏకాదశి (శయన ఏకాదశి) సంధర్భంగా ఆయా ప్రాంతాలలో. ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మొహరం త పాటు తొలి ఏకాదశి పండుగ కూడా రావడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవాలయము నందు శ్రీ వారి కి ప్రాతఃకాల ఆరాధనలో భాగంగా ఉ 5:00 లకు సుప్రభాత సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వారికి విశేష పంచామృత అభిషేకం నిర్వహించి తదుపరి నూతన పట్టు వస్త్రాలు, విశేష తిరువాభరణాలు, వివిధ వర్ణమాయ పుష్పాలతో అలంకరణ చేపట్టారు. చెన్నకేశవ స్వామి వారికి వేద పండితులు సహస్రనామ అర్చన, మహా నైవేద్యం, మంత్రపుష్ప సమర్పణ అనంతరం పంచమ వాద్య ల నడుమ పంచవిధ హారతులు సమర్పణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమాలకు భారీ ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు.





# మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మైనార్టీల సంక్షేమం , సమృద్ధి వారి జీవితంలో ఆనందం నింపడం కోసం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టినట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఆత్మీయ సత్కారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ మేవా నాయకులు ఎమ్మెల్యేను కలిసి సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయనను శాలువాల ను కప్పి పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం ముస్లిం , మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని నాయకులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ స్పందిస్తూ రాష్ట్రంలో ప్రజా రంజక సంక్షేమ పాలన అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధితో పాటు ముస్లిం , మైనార్టీల అభ్యున్నతికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి నేతృత్వంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనారిటీ లకు ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం దశల వారీగా నెరవేస్తుందని యం ఎల్ ఏ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క మైనార్టీకి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ముస్లిం మైనారిటీ జీవితాల్లో మంచి రోజులు రానున్నాయని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం సమాజ అభివృద్ధికి కృషి చేయనున్నారని యం ఎల్ ఏ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వై. ఫక్రొద్దీన్, జిల్లా అధ్యకులు షేక్షవలి, ప్రధాన కార్యదర్శి ఫరూక్, ఉపాధ్యక్షులు జిలాన్ ఆశ్రఫ్అలీ, దౌల,హిదయతుల్ల, అబ్దుల్ రసూల్, సర్దార్, రఫీ, అన్వర్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: హైందవ సంస్కృతి సాంప్రదాయాలు ఆచా రాలలో భాగంగా ప్రత్యేకమైన, అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఏకాదశి పర్వదినం సందర్భంగా స్థానిక గణేశా హరిహర దేవాలయంలో స్వామి వారిని తెల్లవారు జాము నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి దర్శించుపోవడంతోపాటు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందువుల సంస్కృతి సాంప్రదాయాల మేరకు వర్షాకాలంలో వచ్చే మొదటి ఏకాద శిని ఏకాదశి పర్వది నంగా జరుపుకుంటారని, ఏకాదశి నాటినుండి చాతు ర్మాసం, హిందువులకు అత్యంత పవిత్రమైన దక్షిణాయానం ఆరంభం అవుతుందని తెలిపారు. నేటి నుండి హిందువుల పండు గలు ప్రారంభమవుతాయని, ఏకాదశి ప్రజలలో ఉండే చైతన్యానికి ప్రతీక అని, ఏకాదశి అంటే 11 అని, ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు, మనసు కలిపి 11 అవుతాయని వీటిని మనిషి తన ఆధీనంలో తీసుకొని వచ్చి వాటిని భగవంతునికి నివేదన చేయడం ద్వారా ఇంద్రియ నిగ్రహం పెరుగుతుందని ప్రజల విశ్వాసం అని పూజారి రఘునాథ్ తెలిపారు. ఏకాదశి సందర్భంగా స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూల అలంకరణలతో కొలువైన స్వామి వారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని మొ క్కులు తీర్చుకున్నారు. మండల వ్యాప్తంగా గల దేవాలయాలలో ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పాడి పంటలతో గ్రామాలు పచ్చగా ఉండాలంటూ రైతులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఏకాదశిని నిర్వహించుకున్నారు.

# సుందర్రాజు జీవితం దళిత సాహిత్యానికే అంకితం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డా.నాగప్పగారి సుందర్ రాజు 24 వ వర్ధంతి స్మారక సభ బుధవారం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ నాగప్ప గారి సుందర్ రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విధ్యార్థి, ప్రజా ఉద్యమాలు నడిపారన్నారు. యువ రచయితలను, సాహితీ కారులను తయారు చేశారు. చీధపట్టిన కుల సమాజానికి ఒక ధిక్కారస్వరమయ్యాడు. 1999 లో తెలుగు సహాయ ఆచార్యులుగా శ్రీకృష్ణదేవ విశ్వవిద్యాలయంలో తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభి అనతికాలంలోనే (2000) అసువులు బాసారు. " ఆధునిక తెలుగు సాహిత్యంలో ఎగిసి పడిన కెరటం. రాష్ట్రం నడిబొడ్డున హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్, దళిత సాహిత్య వేదిక, మాదిగ సాహిత్య వేదిక, మాదిగ ఆత్మ గౌరవ పోరాట సమితి వంటి సంస్థలను స్థాపించి రాష్ట్ర నలుమూలల అణగారిన బహుజన ప్రజల, దళితులు హక్కుల కోసం దళిత, మాదిగ సాహిత్యానికే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు పరిశోధన విద్యార్థులు అరుణ్ కుమార్ , రామకృష్ణ, ఏ ఐ యస్ ఏ నాయకులు కృష్ణా, యమన్న , అశోక్, పాల్గొన్నారు.

# పీర్ల జల్ది కార్యక్రమం..



నల్లమాడ, మేజర్ న్యూస్: మండలంలో పలు గ్రామాలలో బుధవారం పీర్ల జల్ది కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహిం చారు. పది రోజులపా టు గ్రామాలలో పేర్లను చావడిలో కొలువు చేర్చి ఆపై ఊరేగింపు నిర్వహించారు. ఆఖరి రోజు బుధవారం జల్ది కార్యక్రమంతో పెద్ద పీర్ల పండుగ ముగిసింది. కార్యక్రమంలో భాగంగా మండలంలోని పుల్ల గూర్లపల్లి గ్రామంలో పోలీసులు పర్యటిం చారు. పండుగను ప్రశాంతంగా జరుపు కోవాలని గ్రామస్తులకు సూచించారు. కుల మతాలకతీతంగా పీర్ల పండగలు జరుపుకో వాలని ప్రజలందరూ కలిసిమెలిసి పండుగ చేసుకోవాలని పోలీసులు సూచిం చారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వాలను జయప్రదం చేద్దాం..

## - జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నాల్గవ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జనసేన రాష్ట్ర కార్య నిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన జనసేన నాయకులతో సమావేశం అయ్యారు. పార్టీ పటిష్టతకు క్రియాశీలక సభ్యత్వాలు ఎంతో దోహదపడతాయన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి.. పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన విధానాలకు ఆకర్షితులై అనేకమంది యువత జనసేన పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తిగా ఉందని, వారికి మెరుగైన అవగాహన కల్పించి జనసేన క్రియాశీలక సభ్యులుగా చేయాలని భవాని రవికుమార్ సూచించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శి రొల్ల భాస్కర్, వెంకటనారాయణ, దరాజు భాష, ఆకుల ప్రసాద్, నవీన్ మధు తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి క్షమాపణ చెప్పి తీరాల్సిందే..

-పాత్రికేయులు అంటే అంత చులకనా?



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విజయసాయిరెడ్డి జర్నలిస్టులపై మీడియాపై చేసిన వ్యాఖ్యలకు తప్పనిసరిగా క్షమాపణ చెప్పి తీరాల్సిందేనని ధర్మవరం ప్రెస్ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కాలేజీ సర్కిల్ నుండి కళాజ్యోతి సర్కిల్ వరకు కొనసాగింది. తదుపరి అంబేద్కర్ విగ్రహం ఎదుట విజయసాయిరెడ్డికి వ్యతిరేకంగా పాత్రికేయులు నినాదాలు హోరెత్తించారు. తదుపరి ర్యాలీగా వెళ్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్రహ్మణ్యం కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇరువురికి సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ ముసుగు మధు తోపాటు సిపిఐ నాయకులు మద్దతు పలికారు. అనంతరం మధు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ మీడియా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉండే పాత్రికేయులపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని వారికి హితవు పలికారు. పాత్రికేయులు నిజాలను కళ్ళకు కట్టినట్లు చూపిస్తే, బెదిరించే ధోరణితో మాట్లాడటం పై వారు మండిపడ్డారు. కాబట్టి విజయసాయిరెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో టిడిపి నాయకులు కిరోసిన్ పోతులయ్య, కత్తుల బాబ్జి, నాగరాజు, జనసేన నాయకులు బాలకృష్ణ , చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, బిజెపి నాయకులు శంకర చంద్ర, గట్టు నాగరాజు, ఎంఆర్పిఎస్ నాయకులు రామాంజనేయులు, పెద్దన్న, యాదగిరి, రామకృష్ణ, ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు జానపాటి మోహన్, రమేష్ నాయుడు, రాజా, మజ్జిగ భాస్కర్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అన్ని విధాల న్యాయం చేస్తాం

- బార్ అసోసియేషన్ కమిటీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలందరికీ తగిన న్యాయములు చేసేందుకే బార్ అసోసియేషన్ కమిటీ ఉందని, ఇందుకు సీనియర్ జూనియర్ న్యాయవాదుల సహాయ సహకారాలు మరువలేనివని అధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి గోపికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ సందర్భంగా ఎంఎండిపి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రోషన్ జమీర్, ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ దాదా పీర్, ధర్మవరం నగర అధ్యక్షులు ఎం పారూక్, పుట్టపర్తి అధ్యక్షులు ఎస్ మస్తాన్ వలి కలిసి ధర్మవరం కోర్టు న్యాయవాదులకు, బార్ అసోసియేషన్ వారికి అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఎండిపి జమీర్, దాదా పీర్ మాట్లాడుతూ న్యాయ పరిరక్షణకై నిరంతరం శ్రమిస్తున్న న్యాయమూర్తులకు న్యాయవాద మిత్రులకు కోర్టు సిబ్బందికి ముస్లిం మైనారిటీ డెవలప్మెంట్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిం దన్నారు. నేడు న్యాయవాదులు ఎంతో శ్రమపడి పలు కేసులలో తగిన న్యాయం కక్షిదారులకు చేయడం జరుగుతోందని తెలిపారు. వీరి సేవ లు మరువరానివని తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ మాకు న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎండిపి కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని, మా వంతుగా మా సహాయ సహకారాలు ఎప్పుడూ కూడా ఉంటాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అబ్దుల్లా, సీనియర్ న్యాయవాదులు గుంటప్ప, శంకర నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్యుని జయంతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం శ్రీసత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గోరంట్ల పట్టణం నందు ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దేవరకొండ ఉమా శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయంఏకలవ్యుని మహారాజు జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సదరు కార్యక్రమంలో దేవరకొండ ఉమా శంకర్ మాట్లాడుతూ ఎరుకల ఆరాధ్య దైవమైనటువంటి ఏకలవ్యమహారాజు జయంతిని ప్రభుత్వమే అధికారికంగా జరపాలని అదే రోజున సెలవుదినంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినటువంటి చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడి ఉన్న ఎరుకలను ఆర్థికంగా ఆదుకోవాలని సపరేటు ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తద్వారా హార్దిక ఎలుసుబాటు కలుగుతుందని వారు ఆ సమయంలో మాట ఇవ్వడం జరిగింది. తదుపరి మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఏకలవ్యుని జయంతి ని ప్రభుత్వమే అధికారికంగా జరుపుతుందని అంగీకరించడం జరిగింది. అప్పుడు ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 1200మందితో ఈ కార్యక్రమాన్ని చేయడం కూడా జరిగింది. వారికి ప్రత్యేక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ దేవరకొండ ఉమాశంకర్, సత్య జిల్లా అధ్యక్షుడు గుజ్జుల రవి, మహిళా అధ్యక్షురాలు గుజ్జల గంగులమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే వెంకట్ రాముడు, గోరంట్ల టౌన్ ప్రెసిడెంట్ నరసింహులు, సలహాదారుడు నారాయణస్వామి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వం 4వ విడత నమోదు కార్యక్రమం జూన్ 18వ తేది నుంచి 28 తేది వరకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మండల వ్యాప్తంగా జనసేన నాయకులు జనసైనికులు వీరమహిళలు మెగా అభిమానులు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరూ మన భద్రమైన భవిష్యత్తు కోసం ఈ క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిన్న ప్రవీణ్ తెలియజేశారు. అందుకోసం క్రియాశీలక సభ్యత్వం కొరకు 1. ఆధార్ కార్డు 2. పాస్పోర్ట్ సైజ్ ఫోటో 3. నామిని ఆధార్ కార్డు 4. ఓటర్ ఐడి 5. నగదు రూ.500లు 6. పర్మినెంట్ ఫోన్ నంబర్ ఇవ్వాలని మండల జనసేనా కన్వీనర్ తెలిపారు.



## ముచ్చురామి దాడి కేసులో ఇరువర్గాలపై కేసులు నమోదు

**ధర్మవరం మేజర్ న్యూస్.** మండలం లోని ముచ్చురామి గ్రామంలో సోమవారం జరిగిన ఘర్షణ కేసులు లో ఇరువర్గాల పై రూరల్ పోలీసులు కేసులు నమోదు చేశారు. గ్రామంలో వైసిపి, టిడిపి నాయకులు మధ్య పొలం తో పాటు రాజకీయ విభేదాలున్నాయి. గతంలో టిడిపి వారు తమపై కేసు పెట్టారన్న కోపంతో పొలం వద్ద ఉన్న బాలచందర్, కృష్టయ్య ల పై బోగెలక్ష్మిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నరేంద్రారెడ్డి, నరేష్ రెడ్డి, లోక్నాథ్ రెడ్డి వేట కొడవళ్లతో దాడి చేశారని బాధితుడు బాల చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైసిపి కి చెందిన 5మందిపై 307, 324 సెక్షన్ల కింద కేసు నమోదు చేయగా, టీడీపీ నాయకులు తమపై రాళ్ల దాడి చేశారని వైసిపి నాయకులు నరేంద్ర రెడ్డి, రామకృష్ణా రెడ్డి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిడిపి కి చెందిన బాలచందర్, కిష్టయ్య మరి కొందరిపై 324 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## ఘనంగా పెద్దసరిగెత్తు

**ధర్మవరం మేజర్ న్యూస్** పట్టణంలోని కొత్తపేట సర్కిల్లో పెద్దసరిగెత్తును మం గళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్, హుస్సేన్, ఇమామీ, ఖాశీం, మౌలాలి, బాబావలి, జలాలిటోపీ సాహెబ్ పీర్లస్వామిములనుకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. అదేవిధంగా భక్తులు పానకాలను తీసుకువచ్చి పీర్లస్వామిలకు సమర్పించారు. అనంతరం పీర్లస్వామిలకు చక్కెరచదివింపులు చేశారు. బుధవారం జలదీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బిల్లే శీనయ్య, మాబు. మాబ్బాషా, చంద్ర, హుస్సేన్, సుభహాన్ పాల్గొన్నారు.

## ఘనంగా అక్కమ్మదేవతల పరుష మహోత్సవం



**ధర్మవరం మేజర్ న్యూస్** పట్టణంలోని తారకరామాపురంలో వెలసిన అక్కమ్మదేవతల పరుష మహోత్సవాన్ని బుధవారం పూజారులు గుంజరమహేశ్, బయన్న ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అక్కమ్మ దేవతలకు పం చామృతాభిషేకం, పుణ్యాహ వాచనం, సూక్తపారాయణం జరిపి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. అనంతరం గుట్టకిందపల్లి వంకలో అక్కమ్మదేవతల జలదీ కార్య క్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు గుట్టకిం దపల్లికి చెందిన కేశమ్మ, బాలు కుటుంబ సభ్యులు అమ్మవారికి 7 తులాల వెండి.. నాగపడిగను బహుకరించారు.

## ఘనంగా మొహరం వేడుకలు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిద్దయ్యగుట్ట యాదవ వీధి పేరు బజార్, కొత్తపేట లోని కోట ప్రాంతాలలో మొహరం పండుగ వేడుకలు అత్యంత వైభవంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ మొహరం ఉత్సవాలలో భాగంగా పీర్ల స్వాములు జలధికి వెళ్లాయి ఈ సందర్భంగా పీర్ల స్వాములను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. భక్తాదులు చక్కెర చదివింపులు చేయించి మొక్కుబడులను చెల్లించుకున్నారు. తదుపరి పీర్ల స్వాములను వివిధ రకాల పూల మాలలతో చక్కగా అలంకరించి న వైనం అందరిని ఆకట్టుకుంది. అనంతరం అగ్నిగుండ ప్రవేశం ఘటన అందరిని ఆకట్టుకొని భక్తి భావాన్ని పెంపొందించుకున్నారు. తదుపరి జలధి కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది. ఈ మొహరం పండగ వేడుకల్లో వందలాదిమంది ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ యాక్ట్ ను రద్దు చేయాలనడం అన్యాయం

-ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు



**ధర్మవరం మేజర్ న్యూస్** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును రద్దు చేయాలని ఓసీ సంఘం నాయకులు పేర్కొనడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మిత్తి గొల్ల వరదరాజులు పేర్కొన్నారు. మాదిగ దండోరా రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు ఆర్టే ప్రకాష్ మాదిగ ఆదేశాల మేరకు రేగాటిపల్లి వరదరాజులు మాదిగ తీవ్రంగా ఖండించారు. ఓసి సంఘం నాయకులు కందుకూరిసుబ్బారెడ్డి కార్యకర్తలకు హెచ్చరిక ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకేసును రద్దు చేయమని డిమాండ్ చేస్తున్న మీ డిమాండ్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరిస్తున్నామనారు. మా యాక్టునుఉపయోగించుకొని అగ్రకులాలైనటువంటి మీరు మా దళితులను అడ్డం పెట్టుకొని దుర్వినియోగం చేస్తున్నది కాకుండా ఇప్పుడు ఏకంగా రద్దు చేయమని డిమాండ్ చేయడం చూస్తుంటే ఇందులో ఏదో కుట్ర కోణం దాగి ఉందన్నారు. దీని వెనుక ఉన్న మీ దురాలోచన ఏమిటో అర్థం కావడం లేదు కాబట్టి ఇలాంటి ఆలోచనలు మానుకోండి భవిష్యత్తులో చాలా పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందనీ ఆయన హెచ్చరించారు.




## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అనంత గజగరుధ లక్ష్మీనారాయణస్వామి (తగ్గుదేవాలయం), రంగసుభే ఫిర్కా భగవాన్ దాస్ విఠోబస్వామి దేవాలయం, చెన్నకేశవస్వామి ఆలయాలలో బుధవారం ఈఓ క్రిష్ణయ్య ఆధ్వర్యంలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఏ మంచిపని ప్రారంభించినా దశమి ఏకాదశులకోసం ఏడాది పొడుగునా ఉండే 24 ఏకాదశుల్లో, ఆషాఢ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. పూర్వకాలంలో ఈ రోజునే సంవత్సరా రంభంగా పరిగణించేవారు. వానకారు మొదలైతే అనారోగ్యాలు తలెత్తడం సహజం. శరదృతువు యమ దంష్ట్రిక (యముడి కోర). ఉత్తరాయణం కన్నా దక్షిణాయనంలో పండుగలూ పబ్బాలూ ఎక్కువ. లంఖణం పరమ ఔషధం అనే ఉపవాస దీక్షకు నాంది తొలి ఏకాదశి. స్వాముల వారి మూలవిరాటులకు అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు చేపట్టారు. అనంతరం వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరిం చారు. భక్తులు విష్ణు సహస్ర నామ పారాయణం పటించారు. భక్తిగీతాలాపన గావించారు. ప్రాకారోత్సవం చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

## ఘనంగా మొహరం వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన తనకల్లు తోపాటు పలు గ్రామాలలో మొహరం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రానికి సమయపాన ఉన్న బైరవేశ్వర గుట్ట వద్ద తనకల్లు, కోటూరు, ఉస్తీనిపల్లి, దుగినేపల్లి, కడప లవారి పల్లి, గ్రామాలకు చెందిన పేర్లను ముజావర్లు ఆనవాయితీగా తీసుకొచ్చి ఇక్కడ అన్ని గ్రామాల పేర్లను భేటీలు ( పాతేహ) ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అక్కడే పేర్లకు చదివింపులు, ముక్కు బడులు తీర్చుకు న్నారు. యువకులు తప్పెట్లతో ఈలలు వేస్తూ చిందులు వేస్తూ ఉల్లాసంగా ఉత్సాహం గా గడపడం జరిగింది. అనంతరం ఆ గ్రామాలలో పీర్ల చావడి లో కొలువై డప్పు వాయిదాల మధ్య అలావు కోలాహాలతో సాయంత్రం జలాధికి వెళ్ళి మొహరం వేడుకలు ముగిం పు పలకడం జరిగిందని ముజావర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు పొగాకు బాష మృతి

### - నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సోదరుడు వాసన్న

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు పొగాకు భాషా (60) సోమవారం బెంగళూ రులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకుని వారి మృత దేహానికి నివాళులు అర్పించిన పుట్టపర్తి మాజీ ఎమ్మె ల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోదరుడు దుద్దు కుంట శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పొగాకు భాష మృతి వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని తెలి పారు. పార్టీ అభివృద్ధి కోసం పొగాకు భాష చాలా కష్టపడ్డార న్నా రు. మృతుడి కుటుం బానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత ఆదినారా యణ, సుభక్తుల్ల, రంగా రెడ్డి, ఉత్తప్ప, మాజీ. సర్పంచ్ గంగాధర్, తబ్రేజ్, ఆన్సర్ బాషా, బాబు రెడ్డి, హనుమంత్ రెడ్డి, నక్కల రమేష్, జిలాన్ బాషా, ఇతర నాయ కులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.




# ఓబులేసుని కొండపై ఏకాదశి ఉత్సవాలు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి వద్ద కొండపై వెలసిన ఓబులేశ్వర స్వామి ఏకాదశి ఉత్సవాలను ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి, కొత్తచెరువు ,గోరంట్ల బుక్కపట్నం, మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైకి వెళ్లి ఓబులేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు రోజులు పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రెండు రోజులు పాటు కొండ దిగువ భాగాన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. అధిక వర్షాలు వలన కొండ పైకి వెళ్లేందుకు రహదారి సరిగ్గా లేని కారణంగా నిర్వాహకులు గత రెండు రోజుల నుండి వాటికి మరమ్మతులు చేయించి భక్తులు కొండపైకి సులువుగా వెళ్లేందుకు అన్ని సౌకర్యాలు చేశారు .అంతేకాక కొండ క్రింది భాగాన భక్తుల సహాయ సహకారాలతో కళ్యాణ మండపం నిర్మాణ దశలో ఉంది. ఆలయ కమిటీ సభ్యులు కొండపై భాగాన తాత్కాలిక షెడ్లు నిర్మాణం, వాటర్ ట్యాంక్ నిర్మాణం, రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులను అంచలంచలుగా సాగుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు



అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగరాజుపల్లి, వెంకట గారి పల్లి గ్రామాలకు చెందిన యువకులు కొండకు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓబులేశ్వర స్వామి దేవస్థానం సేవ సమితి అధ్యక్షులు రిటైర్డ్ ఎస్సై గోవిందప్ప, గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, ముఖ్య సలహాదారుడు వాసుదేవరెడ్డి, జాయింట్ సెక్రెటరీ దయ్యాల ఉమాపతి, ఓబులేశ్వర స్వామి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి..




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికలకు ఆరాధ్య దైవమైన ఏకలవ్య జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని ఏపీ ఎరుపుల ప్రజా పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య చిత్రపటానికి మాలలు వేసి స్మరించు కొన్నారు. ఈ సందర్భంగా గంగులప్ప మాట్లాడుతూ ఏకలవ్య జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించి ఆరోజు ప్రభుత్వ చలవదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎరికుల కులస్తులపై దాడులు అవమానాలు జరుగుతున్నాయని అలాంటి సంఘటనలు కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సమితి జిల్లా అధ్యక్షులు కేశప్ప, మహిళా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి గుజ్జల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి మైకుసెట్ విరాళం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయతీ గోరంట్లవారి పల్లి యందు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్రమైనార్టీ కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ రూ.35 వేలు విలువగల మైక్ సెట్ ను విరాళంగా అందిం చారు. అనంతరం ప్రత్యేక పూజల్లో నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందు కున్నారు. గ్రామ పెద్దలు దాతను దృశ్యాలువులతో ఘనంగా సన్మానిం చి, స్వామి వారి చిత్ర పటాన్ని బహుకరిం చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అశోక్, నంబుల పూలకుంట కన్వీనర్ కేవి రమణ, గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.



## సీఐటీయూ మండల కన్వీనర్‌గా కుళ్లాయప్ప ఎంపిక



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల సిఐటియు నూతన మండల కమిటీని బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎన్నుకోవడం జరి గింది. సీనియర్ నాయకులు రమణ, సిఐటియు జిల్లా కార్య దర్శి లక్ష్మీ నారాయణ సమా వేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. సిఐటి యు నూతన కమిటీని ఎంపిక చేశారు. మండల సిఐటియు కన్వీనర్ గా కుళ్లాయప్ప, కో కన్వీనర్ గా పోరాటాల శ్రీరాములు ఎన్నూ కోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా కేశవ శ్రీనివాసులు అంగన్వాడి వరలక్ష్మి మనిమాల శ్రీనాథ్ రమణమ్మ నిర్మల భాగ్యమ్మ సుగుణమ్మ లక్ష్మీదేవి సాలెమ్మ ఇందిరమ్మ రామలక్ష్మమ్మ లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. సందర్భంగా నూతన కన్వీనర్ గా ఎంపికైన కుళ్లాయప్ప, కో కన్వీనర్ పోరాటాల శ్రీరాములు మాట్లా డుతూ కార్మికుల సమస్యల పైన ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకుపోయి కార్మి కులకు సమస్యల పరిష్కారం దిశగా పోరాటాలు నిర్వ హించడం జరుగు తుందని కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.

## ట్రిపుల్ ఐటీకి రెయిన్ బో విద్యార్థి ఎంపిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని రెయిన్ బో పాఠశాలలో చదివిన నల్లమాడ మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన రైతు మిట్టపల్లి అమర్నాథ్ రెడ్డి కుమారుడు మేఘ నాథ్ రెడ్డి కి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించినట్లు ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు యం. జయసింహా రెడ్డి తెలిపారు. ఈ నెల 27న తాను కౌన్సిలింగ్ కు హాజరు అవుతున్న ట్లు ఎంపిక అయిన మా పాఠశాల విద్యార్థి మేఘనాథ్ రెడ్డి తెలి పారు. రెయిన్ బో పాఠశాలలో విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, తద్వారా ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో బాగా చదివి, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించినట్లు విద్యార్థి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షా ఫలి తాలు లో ఓడిసి మండల స్థాయిలో 593 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థికి రైన్బో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.



# జిల్లాకు మరింత పేరు తెచ్చే విధంగా విధులు నిర్వహించాలి

## – జిల్లా ఎస్పీ మాధవరెడ్డి



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో ఇదే సాంప్రదాయంతో మునుపటి లాగే విధులే నిర్వహించి వచ్చే అధికారులకు కూడా ఇదే తోడ్పాటు అందించి జిల్లాకు మంచి పేరు తెచ్చి పెట్టాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డికి బుధవారం ఉదయం పరేడ్ మైదానంలో ఏఆర్ హెూంగార్డ్స్ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు ఫరేడ్ కార్యక్రమం నిర్వహించారు. పరేడ్ మైదానంలో మొదట ఎస్పీకి, జిల్లా అదనపు ఎస్పి విష్ణు, ఏఆర్ డీఎస్పీ విజయకుమార్ లు బొకేలు అందజేసి స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ జీపులో జిల్లా ఎస్పీ కి పరేడ్ మైదానంలో ఏఆర్ హెూంగార్డ్స్ బ్యాండ్ సిబ్బంది ఆత్మీయ వీడ్కోల పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 15 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని, ప్రధానంగా ఏఆర్, హెూంగార్డ్స్ మంచి సేవలు అందించారని కొనియాడారు. బదిలీలలో భాగంగా బాపట్ల జిల్లా నుండి పార్వతీపురం (మన్యం జిల్లా ) జిల్లాకు వెళుతున్నప్పటికి మీ సేవలను ఎన్నడు మరువలేనన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో, క్లిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లే అన్నింట సక్సెస్ కాగలగాలిగామని ఈ సందర్భంగా తెలిపారు. ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ జిల్లాకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీవిష్ణు, ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కపిలేశ్వర స్వామి ఉత్సవాలు





లేపాక్షి మేజర్ న్యూస్:– మండల పరిధిలోని కల్లూరు, నాయన పల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలో కపిలేశ్వర స్వామి వారి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతో చారిత్రక చరిత్ర గల శ్రీ కపిలేశ్వర స్వామి దేవాలయంలో నిత్య పూజలతో పాటు ప్రతి ఏడాది తొలి ఏకాదశి పర్వదినాన నిర్వహించే ఉత్సవాలకు ప్రత్యేకత గలదు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు ఆశేషభక్తుల నడుమ వేద మంత్రాలతో శ్రీ కపిలేశ్వర స్వామి మూల విరాట్ విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, నాయన పల్లె తదితర సమీప ప్రాంతాల భక్తాదులు విరివిగా విచ్చేసి స్వామి వారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా సాయంత్రం వేళలో గ్రామస్తులు, యువకులు ఎంతో ఉత్సాహంతో పారాడు బండ్లు ఉత్సవం నిర్వహించారు. పారాడు బండ్లు, ఎద్దులకు రంగురంగుల వస్త్రాలు తో అలంకరించి గ్రామం నుండి ఆలయం వరకు ఊరేగింపు గావించారు. పారాడు బండ్లతో ఆలయ ప్రదర్శన గావించి బెల్లం, వేరుశనగ భక్తాదులకు అందించి చారిత్రక సాంప్రదాయాలను చాటుకున్నారు. నాయనపల్లి గ్రామానికి చెందిన కే.ఎన్.లక్ష్మీనారాయణ రెడ్డి సహకారంతో స్వామి వారికి ఆకు పూజ, కల్లూరు గ్రామస్తులు దాసన్న గారి వెంకటేశులు, సూర్యనారాయణ, శంకరప్ప, కుళ్లాయప్ప, హరి ప్రసాద్ తదితరుల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని స్వామి వారి ఉత్సవాలు తిలకించి సంబరపడ్డారు.

# రెండు కార్లు ఢీ... పలువురికి గాయాలు..

పరిగి, మేజర్ న్యూస్ : అతివేగం అజాగ్రత్తలతో రెండు కార్లు ఢీకొని పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన పరిగి మండలం యర్రగుంట హైవేలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొడికొండ సిర జాతీయ రహదారిపై ఎర్రగుంట క్రాస్ వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో కారు బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న కర్ణాటక రాష్ట్రం వెంకటాపురం గ్రామానికి చెందిన సుదర్శన్, మనోజ్ తదితరులకు స్వల్ప గాయాలయ్యాయి అని తెలిపారు.



# ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు..

పరిగి, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం కొడిగెనహళ్లి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి మహేష్ బాబు ప్రథమ రాంక్ సాధించినట్లు పాఠశాల ప్రధానాచార్యులు (ప్రిన్సిపాల్) ఎన్ వి.మురళీధర్ బాబు బుదవారం తెలిపారు. ఇడుపులపాయ నూజివీడు ఒంగోలు ప్రాంతాలలో వున్న ట్రిపుల్ ఐటీ విద్యా సంస్థలలో సీట్లు సాధించిన విద్యార్థులకు స్థానిక ఏపిఆర్ యస్ ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు. కొడిగెనహళ్లి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులలో ట్రిపుల్ ఐటి ఇడుపులపాయకు 15 మంది, నూజివీడుకు 5మంది ఒంగోలుకు ఇద్దరు విద్యార్థులు మొత్తం 22మంది ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర, మడకశిర టౌన్,
మడకశిర రూరల్, అమరాపురం, అగళి,
గుడిబండ

# వైభవంగా శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి రథోత్సవం..

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని ముదిరెడ్డిపల్లి లో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు తొలి ఏకాదశి సందర్భంగా కన్నుల పండుగగా అత్యంత వైభవంగా మహారథోత్సవం నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు రథోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు రథోత్సవం కు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మద్దన జయరాములు, అధ్యక్షులు పల్లా లక్ష్మి కుమార్, ఆలయ ధర్మకర్త చింతా గోపాల్, ఉపాధ్యక్షులు మంజునాథ్, సెక్రటరీ డి.సీ.రఘు, ఎం.శ్రీధర్ బాబు, జాయింట్ సెక్రెటరీ పామిశెట్టి రంగా, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.



## కుల మతాలకు అతీతంగా మొహరం వేడుకలు :ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కుల, మతాలకు అతీ తంగా ప్రతి ఒక్కరు ఐక్యత సోదర భావం తో అత్యంత భక్తిశ్రద్ధలతో వాడవాడలా మొహరం వేడుకలను నిర్వహించుకోవడం భారతదేశ సాంప్ర దాయమైన భిన్న త్వంలో ఏకత్వాన్ని చాటుతుందని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు . బుధవారం మండల పరిధిలోని బ్రహ్మదేవర గ్రామస్తుల ఆధ్వ ర్యంలో నిర్వహించిన మొహరం వేడుకలకు ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్ పాల్గొన్నారు. పెద్ద కు ల్లాయి స్వామి, చిన్న కుల్లాయి స్వామి, పేర్లకు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి చక్కెర చది వింపులు నిర్వహిం చారు. కుల మతాల కతీతంగా అందరూ ఐక్యమత్యంతో శాంతి సామరస్యాలతో జీవించాలనే ఉన్నత ఆశయంతో అన్ని వర్గాల వారు అత్యంత భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలను నిర్వహిం చడం జరుగు తోందన్నారు. ఈ సందర్భంగా గ్రామ స్తులకు శుభాకాంక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో చిన్న కోట్ల రాజ, తది తరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులతో చర్చించి.. ఐఆర్ ప్రకటించాలి..

### - ఎస్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉద్యోగ ఉపాధ్యాయుల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన నూతన కూటమి ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, ఆలస్యం, అలసత్వం లేకుండా 12వ పిఆర్సీకి సంబంధించిన మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎస్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా ప్రధమ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న జీవో.117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు పిలచాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, ఆర్థిక కార్యదర్శి జి.ప్రసాద్, జిల్లా ఇన్ చార్జీ సి.నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.సూర్యుడు, కె.చంద్ర శేఖర్, సి.పి.ఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీనియర్ నాయకులు గోవిందు, శివయ్య చారి, మాజీ అధ్యక్షులు రామన్న, గోవిందు సిపిఐ నాయకులు నారాయణస్వామి, రాజారెడ్డి, రాజేష్ ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్స్ సురేష్ కుమార్, కృష్ణ మోహన్, ఫణి భూషణ్, మల్లికార్జున గౌడ్, ఆనంద్ రెడ్డి సత్య సాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ జిల్లా నాయకులు నాగభూషణ సిపిఎస్ రవి పరమేశ్వర్ రెడ్డి, శంకరయ్య బాబ్జి నాయక్, రవికుమార్, మురళీకృష్ణ, ప్రభాకర్, విరుపాక్షి గౌడ్ నరసింహులు సురేష్ కుమార్ మరియు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

## విజయసాయి రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యల పట్ల జర్నలిస్టుల నిరసన ర్యాలీ

హిందూపురం మేజర్ న్యూస్: రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విలేకరులపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పట్టణంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాత్రికేయులు విజయసాయి రెడ్డి డౌన్ డౌన్, ఖబర్దార్ అంటూ నినాదాలు చేస్తూ ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి,అక్కడ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అక్కడి నుంచి ర్యాలీగా వన్ టౌన్ స్టేషన్ కు వెళ్లి విశాఖపట్నంలో జరిగి న ఓ ప్రెస్ మీట్ లో జర్నలిస్ట్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయ సాయి రెడ్డి పై కేసు నమోదు చేయాలని డిమెండ్ చేస్తు సీఐ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతు మీడియా ప్రతినిధులను అసభ్య పదజాలంతో దూషించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు,ప్రజా సంఘాల నాయకులు పాల్గోన్నారు.



# ఎంఈఎఫ్ బలోపేతమే లక్ష్యం..

### - ఎంఈఎఫ్ జాతీయ నేత బండారు శంకర్







అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మంద కృష్ణ మాదిగ నాయకత్వంలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థ అయిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎం.ఈ. ఎఫ్) ను అనంతపురం జిల్లాలో మరిత బలోపేతం చేస్తామని ఆ సంఘం జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎంఈఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీలో పలువురికి చోటు కల్పించారు. జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా కేపీ నగేష్ ( శింగనమల), జిల్లా ఉపాధ్యక్షులుగా టీ. లక్ష్మణ్ (కళ్యాణ దుర్గం), వార్డెన్ నాగరాజు ( కళ్యాణదుర్గం), జిల్లా జాయింట్ సెక్రటరీగా జి. రామాంజినేయులు ( గుంతకల్లు) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్, రమేష్ మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అత్యధిక మాదిగల జనాభా కలిగిన జిల్లా అయిన అనంతపురం జిల్లాలో మాదిగ ఉద్యోగుల సమాఖ్యను బలోపేతం చేసేందుకు ప్రతి ఉద్యోగి గడపను, ప్రతి కార్యాలయాన్ని సందర్శించి మాదిగ ఉద్యోగుల వివరాలను సేకరించి ఎం.ఈ.ఎఫ్ లో భాగస్వాములను చేస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే ఉద్యమాలకు అండగా నిలుస్తామన్నారు. త్వరలోనే సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పైన అంతిమ తీర్పు రాబోతున్నదని..ఆ తీర్పు మాదిగ, ఉప కులాలకు అనుకూలంగా ఉంటుందనే నమ్మకం ఉందన్నారు. ఏనాటికైనా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించు కుంటామని, మాదిగలకు వెయ్యేళ్ళ భవిష్యత్తును అందిస్తామని అన్నారు. మాదిగ ఉద్యోగులకు సర్వీస్ అంశాల్లో గానీ, ఉన్నతాధికారుల వేధింపుల విషయాల్లో గానీ ఇబ్బందులు ఉంటే తప్పకుండా వారికి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎం ఈ ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు నాగేంద్ర, జిల్లా కోశాధి కారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు రొక్కరూకల శ్రీనివా సులు, ఎ.కిష్టప్ప, యస్.వన్నూరు పాల్గొన్నారు.

## మూతబడిన వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం



అనంతపురం మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో వైసీపీ ప్రభుత్వంలో మూతపడిన వాటర్ ప్లాంట్ ను పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తోపుదుర్తి గ్రామ ప్రజల సౌకర్యార్థం గత టిడిపి ప్రభుత్వ హయాంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సౌకర్యం కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా రెండు రూపాయలకే ఒక క్యాన్ నీళ్లను అందించడం జరిగిందన్నారు. 2019 లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సొంత గ్రామంలో రౌడీయిజంతో ప్రజలు త్రాగే నీటిని కూడా దూరం చేయడం జరిగిందన్నారు. వాటర్ ప్లాంట్‌లో ఉన్న పరికరాలను ధ్వంసం చేసి ప్లాంట్ లో వెల్డింగ్ షాపును ఏర్పాటు చేశారన్నారు. ఆనాటి నుంచి ఎమ్మెల్యే సొంత గ్రామంలో మంచినీటికి తీవ్ర ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొన్నారన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ టిడిపి అధికారంలోకి రావడంతో మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ సహకారంతో టిడిపి ఆత్మకూరు మండల నాయకులు బాలాజీ చెరువుతో మూతబడిన వాటర్ ప్లాంట్ కు మరమ్మతులు చేయించి నూతన యంత్రాలు ఏర్పాటు చేసి వాటర్ ప్లాంట్ తిరిగి ప్రారంభించామని తెలిపారు. ఇకపై గ్రామంలో ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడం జరుగుతుందని, ప్రజలందరూ కూడా వాటర్ ప్లాంట్ ను సదినం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మదిగుబ్బ లక్ష్మీనారాయణ, బి యాలేరు ఈడిగ ఈశ్వరయ్య, స్థానిక గ్రామ సీనియర్ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24న జాషువా సాహిత్యంపై సదస్సు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : పద్మభూషణ్ ,నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ బిరుదాంకితుడు మహాకవి గుర్రం జాషువా 53వ సాహితి సదస్సు నిర్వహిస్తున్నట్లు జాషువా సాహిత్య పీఠం నిర్వాహకులు తెలిపారు. బుధవారంస్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ లో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.ఈనెల 24 బుధవారం ఆర్ట్స్ కళాశాల ప్రధాన గేటుకు ఎదురుగా ఉన్న మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరము ఉదయం 11 గంటలకు జాషువా సాహిత్యం పై సాహితీ సదస్సు ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ సెమినార్ హాల్లో జరుగుతుందన్నారు.సదస్సుకు ప్రధాన వక్తగా జనప్రియ కవి ఏలూరు యంగన్న, , డాక్టర్ జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఆచార్య జి బాలసుబ్రహ్మణ్యం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దివాకర్ రెడ్డి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు, రిజిస్ట్రార్ కే సుధాకర్ బాబు తదితరులు పాల్గొని జాషువా సాహిత్యం పై ప్రసంగిస్తారు. అలాగే జాషువా సాహిత్యం పై నిర్వహించిన వక్తృత్వ ,వ్యాసరచన పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం జరుగుతుందన్నారు. కావున సాహితీవేతలు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, జాషువా సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొని జాషువా సాహిత్య సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్.నాగ లింగయ్య, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అకడమిక్ కన్సల్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, సి.ఎన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొని జాషువా వర్ధంతి సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు.



## శ్రీ కపిలేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న లేపాక్షి ఆలయ చైర్మన్

లేపాక్షి మేజర్ న్యూస్: ఆషాడ శుద్ధ ఏకాదశి పండుగ ను పురస్కరించుకొని లేపాక్షి మండలం నాయనపల్లి గ్రామ దేవాలయం శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయం వద్ద సాయంత్రం జరిగిన ఉత్సవ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామనందన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో చైర్మన్ రమానందన్ కు ఘనంగా సన్మానం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా ఎడ్ల బండి పై ఎక్కి ఊరేగింపులో పాలుపంచుకున్నారు.



# సమస్యల వలయం అత్యవసర వైద్య విభాగం..

- ఏర్పాటులో ఆర్భాటం - వసతులలో నిర్లక్ష్యం - రోజురోజుకు పెరుగుతున్న ఇబ్బందులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం - అవస్థలు పడుతున్న రోగులు - నిద్రావస్థలో అధికార యంత్రాంగం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర చికిత్స వైద్య విభాగం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. ఆర్భాటం తో ఎలాంటి వసతులను కల్పించకుండా కేవలం తమ స్వార్థ ప్రయోజనాలతో రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న అధికారులు వసతుల కల్పనలో మాత్రం పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేవలం స్టిక్కర్లు మార్చి క్యాజువాలిటీగా ఉన్న విభాగాన్ని అత్యవసర వైద్య చికిత్స విభాగంగా మార్చారు. కానీ అక్కడ అన్ని ఇబ్బందులే ఎదురవుతున్నాయి. కనీస వసతులు కూడా లేకుండా దానిని ఆర్భాటంతో ప్రస్తుతం ఉన్న అధికారులు ప్రారంభించారు. అత్యవసర వైద్య విభాగంలో కనీసం 50 పడకలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వైద్య చికిత్సలను అందించాల్సిన అవసరం ఉంటే కానీ ఇక్కడ మాత్రం ఎలాంటి వసతులు కల్పించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.






### కిక్కిరుస్తున్న ఆసుపత్రి..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగం ప్రతిరోజు రోగులతో కిక్కిరుస్తుంది. ప్రజలకు కనీస వసతులు కల్పించాలన్న ధ్యాస కూడా లేకుండా అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటీవల సూర్య దినపత్రిక అత్యవసర వైద్య విభాగంలో బ్యాండేజ్, దూది కూడా లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారని కథనం ప్రచురించింది. అంతేకాదు కనీస వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి కూడా అక్కడ లేదు. క్యాజువాలిటీ లో పడే ఇబ్బందులు చూస్తూ ఉన్నప్పటికీ అధికారులు పూర్తి నిర్లక్ష్యం తమ స్వార్థ ప్రయోజనాలతో వాటిలో ఎలాంటి సౌకర్యాలను కల్పించకుండా అత్యవసర వైద్య విభాగంగా మార్చేశారు. ప్రతి బెడ్డుకు ఆక్సిజన్ వెంటిలేటర్ సౌకర్యం కల్పించాల్సి ఉండగా, వాటిని ఎలాంటి పరిస్థితుల్లో కూడా కల్పించకుండా కనీస స్థాయి బెడ్ లను కూడా ఏర్పాటు చేయకుండా అత్యంత దౌర్భాగ్య దయనీయమైన పరిస్థితుల్లో వైద్య సేవలను అందిస్తున్నారు.

### డ్రెస్సింగ్ రూమ్ లో బెడ్ల పరిస్థితి దయనీయం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో అత్యంత ప్రముఖమైనది అత్యవసర సమయాలలో వినియోగించేది డ్రెస్సింగ్ రూమ్. కానీ అక్కడ పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. కనీస వసతులు లేకుండా అక్కడ వైద్యాన్ని అందిస్తున్నారు. డ్రెస్సింగ్ రూమ్ లో కేవలం మూడు అంటే మూడు బెడ్ లను ఏర్పాటు చేశారు. అవి కూడా అత్యంత దారుణమైన దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నాయి. నిత్యం రక్తపు మరకలు, సెల్యులైటిస్ కేసుకు సంబంధించిన పురుగులు ఆ బెడ్లపై తచ్చాడుతున్న సంఘటనలు రోజుకు వందల సార్లు దర్శనమిస్తున్నాయి. వాటిని మార్చాలనే కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా అధికార యంత్రాంగం దుర్భరమైన దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో కాలాన్ని గడుపుతున్నారు. వరుస కథనాలు ప్రచురిస్తున్న అధికారులలో కనీస చలనం రాకపోవడం దారుణం అంటూ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.

### వైద్యం అందాలంటే గగనమే..

అత్యవసర వైద్య విభాగంలో వైద్యుల కొరత పెద్ద ఎత్తున కనిపిస్తోంది. కనీస పర్యవేక్షణ లేకుండా అక్కడి దుర్భరమైన పరిస్థితులను చూసి చూడనట్లుగా ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు ఎదురవుతున్నాయి. వాటిలో కనీస సౌకర్యాలను కల్పించడంలో కూడా అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని పెద్ద ఎత్తున విమర్శిస్తున్నారు. ఇటీవల మేడ పైనుంచి పడి ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో చేరిన ఓ రోగికి బెడ్లు లేకపోవడంతో స్ట్రెచర్ పైననే అతనికి వైద్య సేవలను అందించిన దౌర్భాగ్యమైన పరిస్థితి ఇటీవల కథనంలో ప్రచురించాము. అదేవిధంగా బెడ్లు లేక టేబుల్ మీద పడుకోవడం అత్యవసర వైద్య విభాగంలో కూర్చి మీదనే వైద్య సేవలు అందించిన దుర్భరమైన పరిస్థితులు కూడా అక్కడ నెలకొన్నాయి. వీటిపై అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తుండడంతో పరిస్థితి మరింత దిగజారి పోయిందంటూ విమర్శిస్తున్నారు.

### నిధులు గోల్ మాల్..

అత్యవసర వైద్య విభాగం ఏర్పాటు చేస్తున్నామంటూ భారీ ఎత్తున నిధులను దోచేశారని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. వాటిలో ఎలాంటి సౌకర్యాలను కల్పించకుండా కనీసం ఆక్సిజన్ వంటి సౌకర్యాన్ని కూడా కల్పించని పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. వీటికి సంబంధించి కోట్ల రూపాయల నిధులను కేటాయించి వాటి ద్వారా కేవలం టేబుళ్ళు, కప్పు బోర్డులను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిధులు గోల్మాల్ చేశారంటూ పెద్ద ఎత్తున విమర్శిస్తున్నారు. ప్రధానంగా రోగులకు వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్య అధికారుల ది. కానీ వాటిని పక్కన పెట్టి ఇతర అంశాలను జోడిస్తూ మొత్తం నిధులను దోచి పెట్టారని తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదురవుతున్నాయి. నిధుల గోల్మాల్ కు సంబంధించి వరుస కథనాలను ప్రచురిస్తాం.











# రైతులు, కార్మికులు, కౌలు రైతులను ఆదుకోవాలి

## - ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి

కదిరి, మేజర్ న్యూస్: ఈనెల 18వ జిల్లాలోని రైతులు వ్యవసాయ కార్మికులు కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తారీఖున జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాలం వద్ద వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం 20వేల రూపాయలు రైతులకు వెంటనే ఇవ్వాలి, 2023వ సంవత్సరములో ఖరీఫ్ సీజన్లో తుఫాను వల్ల దెబ్బతిన్న పంట లకు పంట లభిమా పరిహారం తక్షణమే రైతులకు ఇవ్వాలి.రైతుల అన్ని రకాల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి, కేరళ తరహా రైతు విమోచన చట్టం చేయాలి.రైతాంగాన్ని అప్పుల నుండి కాపాడాలి రైతులను రుణ విమోచితుని చేయాలి. మోటర్లకు మీటర్లు పెట్టే జీవో నెంబర్ 22 రద్దు చేయాలన్నారు. భూమి యాజమా న్యంతో నిమిత్తం లేకుం డా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలన్నీ రైతు పెట్టుబడి సాయం పంట రుణాలు ఇన్పు ట్ సబ్సిడీ పంటల బీమా వర్తింపచే యాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాలు కౌలు రైతులకు అమలు చేయాలి.ఉపాధి హామీ పనులు పనులు 200 రోజులు పెంచాలి 600 రూపాయలు రోజువారి కూలీ ఇవ్వాలి, పెండిం గ్లో ఉన్న పాత బకాయి లన్నీ తక్షణమే కూలీలకు చెల్లించాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ జిల్లాలో పట్ రైతులకు ఇవ్వాల్సిన ఇన్సెంటివో 60 కోట్ల రూపాయలు తక్షణమే ఇవ్వాలని, షెడ్లు నిర్మాణానికి సబ్సిడీ పెంచాలి పట్టు రైతులను ప్రోత్స హించాలి సాగు విస్తీర్ణం పెంచాలి.వ్యవ సాయం గిట్టక ఈ జిల్లాలో పాల రైతులు సంఖ్య పెరి గిందన్నారు. పాల రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పశువు లకు మెరుగైన వైద్యం అందించాలి.



ఈ జిల్లాలో పరిశ్రమల పేరుతో నేషనల్ హైవే రోడ్ల విస్తరణ పేరుతో రైతుల నుండి తీసుకున్నటువంటి భూములకు పరిహారం వెంటనే చెల్లిం చాలన్నారు. ఈ జిల్లాలో రేపు 18 వ తారీకు ఇవ్వనున్న వినతి పత్రం కార్య క్రమంలో రైతులందరూ అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సివిల్ సప్లయి

# హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలి

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం ప్రాంతంలో చెన్నేకొత్తపల్లి, బుక్కపట్నం, ధర్మవరం మండలాల్లో ఉన్న స్టాక్ పాయింట్ల హమాలీలకు ఈఎస్ఐ సోకేరం కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం జనరల్ బాడీ సమావేసం ధర్మవరం మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు నేలకోటప్ప అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ గారు హాజరై మాట్లాడారు. సివిల్ సప్లై హమాలీలకు ప్రతినెల డీలర్స్ నుంచి వస్తున్న కూలి చెల్లింపులో నిర్లక్ష్య ధోరణి జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అధిగమించి సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 70 మంది హమాలీలకు సంబంధించి ఆరు, ఏడు సంవత్సరాలుగా పనిచేసిన హమాలీల పేర్లను వెంటనే లిస్ట్ లోకి ఎక్కించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని 12 స్టాక్ పాయింట్లలో 200 మందికి పైగా ఉన్న హమాలీలు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు.

చేసిన పనికి కూలి అడిగితే మాకు సంబంధం లేదు అని అనేక స్టాక్ పాయింట్లలో ఉన్న కాంట్రాక్టర్లు తెలియజేయడం బాధాకరమన్నారు. నిత్యం తాగడానికి మంచినీరు ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ వాటిని కూడా కొన్ని స్టాఫ్ పాయింట్లు ఉల్లంఘించి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా కొంతమంది అధికారులు వ్యవహరించడం జరుగుతుందన్నారు.

స్వీపర్, వాచ్మెన్ లకు సుమారు 7 నెలల నుంచి జీతాలు ఇవ్వకపోతే వారు ఎలా వారి కుటుంబాన్ని పోషించుకుంటారని, జీవనం ఎలా గడుపుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా అమాలీల పట్ల సానుకూలంగా సమస్యలన్నిటిని పరిష్కరించాలని కోరుతున్నాము అన్నారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు, కోశాధికారి రాందాసు. మేస్త్రీలు ఆంజనేయులు, గంగాధర్, కదిరప్ప, కోటప్ప. సిఐటియు మండల అధ్యక్షులు ఆదినారాయణ. కార్యదర్శి అయూబ్ ఖాన్. జిల్లా నాయకులు జెవి రమణ. ఎస్ .ఏచ్.బాషా, రైతు సంఘం అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# రేపు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**-ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్**



**ధర్మవరం మేజర్ న్యూస్...** ధర్మవరం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనుంది. నూతన కమిటీ అధ్యక్షులుగా ఎం. వేణుగోపాలచార్యులు, కార్యదర్శిగా ఆకులేటి రమేష్ బాబు, కోశాధికారిగా ఉలవల నాగేంద్ర, ఉపాధ్యక్షులుగా ఉట్టి ప్రసాద్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్ పుట్లూరు నరసింహులు క్లబ్ సర్వీస్ చైర్మన్గా కొత్త శ్రీరాములు మెంబర్షిప్ చైర్మన్గా వెంకటేష్ కుమార్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా గోసేరాధాకృష్ణ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారం పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురం నందుగల లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నందు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నట్లు పాలకవర్గం పేర్కొంది. ఈ ప్రమాణ స్వీకారానికి లయన్స్ అధ్యక్షులు గూడూరు మోహన్ దాస్ సభ అధ్యక్షత వహిస్తారని, లయన్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి సభ నిర్వహణ బాధ్యత నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రమేష్ నాథ్ రెడ్డి కూడా హాజరవుతున్నట్లు కమిటీ పేర్కొంది. ప్రస్తుతం నూతన కమిటీ రాబోయే 2024- 25 సంవత్సరానికి గాను ఈ పాలకవర్గం ఉంటుందని ఈ కమిటీ లయన్స్ క్లబ్ ని మరింత అభివృద్ధి వైపు తీసుకెళ్తారన్న అపారమైన నమ్మకంతోని ఎంతో సమాజ సేవలు ముందుండే వ్యక్తులను గుర్తించి కమిటీనీ వేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ అయామ్ లో లైన్స్ క్లబ్ సేవ చేయడంలో ముందుంటారన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వేణుగోపాల చార్యులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తమపై నమ్మకంతో అతిపెద్ద బాధ్యతను అప్పగించిందని వారి నమ్మకం నువ్వు చేయకుండా కమిటీలోని రమేష్ నాగేంద్ర వంటి యువకులతో కలిసి లయన్స్ క్లబ్ ను అగ్రభాగాన నిలబెడతామని ఆయన పేర్కొన్నారు

# ఎమ్మెల్యేకు ఆహ్వానం

**నల్లచెరువు మేజర్ న్యూస్:**మండల కేంద్రములోని శ్రీ సత్యసాయి బాబా ఆలయ కమిటీ సభ్యులు కదిరి ఎమ్మెల్యే కందికంట వెంకట ప్రసాద్ కు శ్రీ గురు పౌర్ణిమ వేడుకలకు ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా అందజేసి ఆహ్వానం అందించారు. అనతరం దుశవలు కప్పి ఘనంగా సన్మానించి స్వామి వారి వెండి చిత్ర పటం ను అందించారు.ఆలయ కమిటీ సభ్యులు పడుచూరి సుభాష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోనీ శ్రీ సాయిబాబా ఆలయం లో జరుగు గురుపౌర్ణమి వేడుకలు కు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నీ ఆహ్వానించడం జరిగిందనీ గతః కొన్ని సంవత్సరాలు గా ఆలయ అభివృద్ధి కి ఎమ్మెల్యే చేసిన సహకారం మరవలేదని ఆహ్వానం ను సానుకూలంగా స్వీకరించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారన్నారు కార్యక్రమంలో పీ నగేష్ కుమార్.యువ నాయకులు సతీష్ చౌదరి.నగేష్ కుమార్ .హరీష్.రవికుమార్ పాల్గొన్నారు.




# కారంచేడు అమరవీరులకు ఘన నివాళులు

**- ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తేహత్యలు చేస్తున్నారు.. సాకే హరి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** సమాజంలో ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్న దళితులను ఆధిపత కులాలు హత్యలు చేస్తున్నాయని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కారంచేడు అమరవీరులకు దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1985 జులై 17న కారంచేడు దళితులను తాగునీటి విషయంలో ఏర్పడిన చిన్న తగాదాను కసిగా పెంచుకొని అగ్రకులాల వాళ్ళు కత్తులు,గుడ్డలు,బరిసెలతో ముకుమ్మడిగా దాడి చేసి అతి కిరాతకంగా ఏడు మంది దళితులను ఊతుకోత కోశారని వాపోయారు. ఆత్మగౌరవం, సమాన హక్కులు,వివక్షతకు వ్యతిరేకంగా ఎంతటి పోరాటాలకైనా సిద్ధమే అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సాకే హరి, సుగమాంచి శ్రీనివాసులు, గంగాధరప్ప, దాసరి అది నారాయణ, యల్లన్న, ప్రకాష్, దామోదర్, నరేష్, సుందరం, రామాంజనేయులు తదితరలు పాల్గొన్నారు.

# కదిరి రేణుక ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**- మహిళ కడుపులో ఉన్న 12 కిలోల గడ్డని తొలగించిన వైద్యుల బృందం**

**- మెరుగైన వైద్య సేవలు అందిస్తాం వైద్యులు రేణుక,అశోక్ రెడ్డి**

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణం లోని రేణుక మల్టీ స్పెషాలిటీ హాస్పి టల్ నందు బుధవారం అరుదైన శస్త్రచికిత్సతో 12 కిలోల గడ్డను తొలిగించారు. ఇందుకు సంబంధించి వైద్యులు తెలిపిన వివరాల మేరకు... పట్టణానికి చెందిన మహిళ ఈ నెల 15న సోమవారం రేణుక హాస్పిటల్ కు వచ్చి వైద్యులను సంప్రదిస్తే 4 సంవత్సారాలుగా పొట్టవాపుతో ఇబ్బంది పడుతుండేదని పేర్కొన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పలు ఆసుపత్రులకు వెళ్లడం జరిగిందని, మా రేణుక మల్టీ స్పెషాలిటీ హాస్పి టల్ కు వచ్చా రన్నారు. వైద్యులు వెంటనే అడ్మిట్ చేసు కొని అవసరమైన పరీక్షలు చేసి ఆమెకి అత్యవసరం ఆపరేషన్ చేయాలని బందువులకు చెప్పడం జరిగిందన్నారు. అందుకు పేషెంట్, వారి బందువులు సుముఖత వ్యక్తం చేయడంతో రేణుక హాస్పి టల్ బృంద వైద్యులు రేణుకారెడ్డి, అనూష వారి నమ్మకంతో అడ్మిట్ అయి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ ఆపరేషన్ దిగ్విజయంగా పూర్తి చేసి మహిళ అండానికీ సంబందించిన గడ్డగా డాక్టర్లు గుర్తించామన్నారు. అలాగే పేషెంటకు ప్రాణాపాయం లేకుండా 12 కిలోల గడ్డని తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తతం పేషెంట్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు డాక్టర్లు రేణుకా రెడ్డి, అనుష అశోక్ రెడ్డి మాట్లాడుతూ కదిరికి చెందిన మహిళ కడుపులో గడ్డవలన అనేక ఆస్పత్రులకు వెళ్లి ఆమెకు నయం కాదని భావించారని మా హాస్పిటల్ కి రావడంతో ఇబ్బంది ఏం లేదు ఆపరేషన్ ద్వారా గడ్డం తొలగిస్తామని నమ్మకంగా చెప్పడంతో మాపై నమ్మకంతో హాస్పిటల్లో అడ్మిట్ అయిందన్నారు. డాక్టర్లు అనూష, విజయ్, మాల, రేణుకారెడ్డి ఆధ్వర్యంలో శాస్త్ర చికిత్స చేసి ఆమెలోని గడ్డను తొలగించామన్నారు. అలాగే ఇలాంటి ఎన్నో రకాలకు బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు చికిత్స నిమిత్తం వెళ్తుంటారని సుధూర ప్రాంతాలకు వెళ్లకుండా కదిరిలోనే ఇలాంటి ఆపరేషన్లు ఎన్నోచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లక్ష్యం తో పని చేస్తున్నట్లు డాక్టర్లు రేణుకారెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. కదిరి ప్రాంత ప్రజలు రేణుక ఆసుపత్రి సేవలను ఉపయోగించుకోవాలని వారు పిలుపు నిచ్చారు.

## ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో

# సీటు సాధించిన శ్రీ విజ్ఞాన్ విద్యార్థిని దివ్యశ్రీ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థిని దివ్యశ్రీ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించింది. నల్లమాడ మండలం పులగం పల్లికి చెందిన దివ్యశ్రీ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు తమ పాఠశాలలో చదివింది. పదవ తరగ తిలో అత్యధికంగా 583 మార్కులు సాధించి ఇడుపుల పాయ ట్రిపుల్ఐటీ లో సీటు సాధించడం సంతోషంగా ఉందని శ్రీ విజ్ఞాన్ కరస్పాండెంట్ మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని దివ్యశ్రీ మాట్లాడు తూ తాను బాల్యం నుంచి శ్రీ విజ్ఞాన్ పాఠశాలలో చదివానని, అక్కడ క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడం తోనే పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించానన్నారు. అందు వలనే తనకు ట్రిపుల్ ఐటీ లో సీటు వచ్చిందని పేర్కొ న్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల అధ్యాపక బృందం కరెస్పాండెంట్ విద్యార్థినికి శుభా కాంక్షలు తెలియజేశారు.